

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 14 సెప్టెంబర్ 2025

పేజీలు 11








# స్వచ్ఛత అంటే ఇదేనా..?

5 లో..

- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ నిర్వహణలో కార్యదర్శుల నిలువెత్తు నిర్లక్ష్యం
- వి.కోట పంచాయతీలో ఎక్కడ చూసినా చెత్తే
- గంగమ్మ,కట్టు కాలువలో టన్నులకొద్దీ వ్యర్థాలు
- పారిశుద్ధంపై దృష్టి సారించని అధికారులు
- నిర్లక్ష్యం వీడకపోతే రోగాలతో జనం మంచం పట్టాల్సిందే
- వి.కోట పంచాయితీని సుందర గ్రామాలుగా తీర్చిదిద్దాలన్న
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోరా..?

జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలో నిజం చేయడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన స్వచ్ఛ దివస్ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర వంటి అద్భుత కార్యక్రమాలను కొంతమంది అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమ నిర్లక్ష్యంతో అబాసుపాలు చేస్తున్నారు... వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించే విధంగా అడుగులు వేసి స్వర్ణ ఆంధ్ర... స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన వి.కోట పంచాయితీ కార్యదర్శి నిలువెత్తు నిదర్శనం ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలన్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలను వి.కోట పంచాయతీ కార్య దర్శి చెవికి ఎక్కించుకోవడం లేదు.. చెత్త సేకరణతో పాటు మరుగు నీటి నిల్వలు లేకుండా ఉద్యమంలా ఈ కార్యక్రమాన్ని చేపట్టాల్సింది పోయి మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు.

వి.కోట మేజర్‌న్యూస్..

# గ్రామాల్లో ఆకస్మిక జ్వరాలపై దృష్టిపెట్టండి



**రోజు రోజుకీ పెరుగుతున్న జ్వర బాధితుల సంఖ్య**

**కేవీబి పురం మేజర్ న్యూస్:** కేవీబిపురం మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో వైరల్ ఫీవర్లు నా పెద్ద తేడా లేకుండా భయభ్రాంతులకు గురి చేయడం ప్రజలకు ఆందోళన కలిగిస్తుంది. చిన్న పెద్ద తేడా లేకుండా జ్వరాలతో ఇబ్బంది పడుతు వస్తున్న టువంటి ఈ జ్వరాలు కనీసం పది రోజుల వరకు ఉంటూ అటు తర్వాత జ్వరాలు తగ్గినప్పటికీ సైడ్ ఎఫెక్ట్స్ తో తో బాధపడు తున్నట్లు మండల ప్రజలు చెప్పడం జరిగింది. ఎటు చూసినా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రవేట్ హాస్పిటల్స్ నందు జ్వరాలతో కిక్కరిసిపోతున్నారు. హాస్పిటల్స్ చాలా దూరంతో వల్ల తాము వెళ్లలేక పోతున్నామని కాబట్టి గ్రామాల్లో ఉన్నటువంటి సచివాలయాల్లో మినీ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బందిలను సమయానికి ఉంచుతూ మందులను మరియు ఇంజక్షన్లను అలాగే అన్ని రకాల జ్వరాలకు సంబంధించిన బ్లడ్ టెస్ట్ కిట్లను అందుబాటులో ఉంచవలసినదిగా కేవీబి పురం మండల గ్రామీణ ప్రజలు కోరడం జరిగింది. ఈ జ్వరాలు ఒకరి నుంచి ఒకరికి వేగంగా సోకుతూ చాలామంది జ్వరాల బారినపడి ఇబ్బంది పడడం జరుగుతుంది. ముఖ్యంగా మారిన వాతావరణం మరియు పరిసర ప్రాంతాల్లో మురుగునీరు మరియు నిల్వ ఉంచిన నీళ్ల వలన కలుషిత నీటి వలన దోమల వలన జ్వరాలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయని ఇలానే ఉంటే ప్రాణాపాయ స్థితికి దారి తీయచ్చని రెవెన్యూ శాఖ అలాగే ప్రతి పంచాయతీకి సంబంధించిన పంచాయతీ కార్యదర్శుల వారు

మిగతా 2లో..

## నేడు తిరుపతికి సీఎం చంద్రబాబు రాక

5లో..



2 లో

మహిళా సాధికారిత తొలి జాతీయ సదస్సుకు

## ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్



8 లో

వైభవంగా పుష్పపల్లకిపై

## పార్వతీపుత్రుడు



ప్రపంచాన్ని శాసించేది

## దేశ యువతే..

పరిశోధన, పబ్లికేషన్ రంగాలల్లో భారత్ 3వ స్థానం

ఇన్నోవేషన్లపై యువత దూసుకుపోతోంది

ఎన్ఎస్ఏపీ సభ్యులు సతీష్ రెడ్డి

వివరాలు 4లో..

# మహిళా సాధికారిత తొలి జాతీయ సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** నేడు రేపు తిరుపతి జిల్లాలో జరగనున్నతొలి మహిళా సాధికారితపై పార్లమెంటరీ, శాసనసభ కమిటీల జాతీయ సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో సంబంధిత శాఖాధికారులు, పోలీసు విభాగం, ట్రాఫిక్ సిబ్బంది, ఆరోగ్య, మున్సిపల్ శాఖలు సమన్వయంతో ఏర్పాట్లను పరిశీలించారు.మొదటి రోజు తిరుపతి రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నందు ఉదయం 10.50 గంటలకు లోక్ సభ స్పీకర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్,అసెంబ్లీ స్పీకర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి,రాష్ట్ర శాసన వ్యవహారాల శాఖ మంత్రి, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, పార్లమెంట్ అసెంబ్లీల మహిళా సాధికారిత కమిటీ చైర్పర్సన్ లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, అనంతరం పాల్గొన్న ప్రముఖులు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంఘిస్తారు. 12.30 గంటలకు కమిటీ వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన విందులో ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. విందు అనంతరం ముఖ్యమంత్రి 2.15కు తిరుగు ప్రయానముకానున్నారని తెలిపారు. మద్యాహ్నం 1.30 గంటలనుండి 4.30 గంటలవరకు సదస్సులో మహిళా సాధికారత ప్రధాన అంశాలపై చర్చిస్తారు. ఈ కార్యక్రమం అనంతరం రాత్రి 7.30 గంటలకు చంద్రగిరి కోట నందు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విచ్చేసిన కమిటీ ప్రముఖులకు అసెంబ్లీ స్పీకర్ అతిధ్యమిస్తారన్నారు. రెండవ రోజు 15న ఉదయం 10 గంటలకు రాష్ట్ర గవర్నర్, లోక్ సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్, అసెంబ్లీ స్పీకర్, లెజిస్లేటివ్ కౌన్సిల్ డిప్యూటీ చైర్పర్సన్, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, పార్లమెంట్ అసెంబ్లీల మహిళా సాధికారిత కమిటీ చైర్పర్సన్ లు పాల్గొని కార్యక్రమంలో ప్రసంగిస్తారు. కార్యక్రమం ముగింపు అనంతరం మద్యాహ్నం కమిటీ వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర గవర్నర్ అతిధ్యమిస్తారు. 2.45గంటలకు శ్రీ కాళహస్తి దర్శనం అనంతరం రాత్రి 7.30 గంటలకు రాహుల్ కన్వెన్షన్ హాల్ నందు అతిధులకు డిప్యూటీ స్పీకర్ ఆతిధ్యం ఇస్తారు. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి మహిళా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొనసున్నారని, వివిధ రాష్ట్రల నుండి కమిటీ సభ్యులు, మహిళా ప్రతినిధులు పాల్గొని మహిళా సాధికారిత అంశాలపై చర్చించనున్నారని, రాష్ట్ర కేంద్ర స్థాయి ముఖ్య అతిథులు కూడా హాజరుకానున్నారని, సదస్సు విజయవంతం కావడానికి అవసరమైన వసతి, భోజన, రవాణా, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయని తెలిపారు. వైద్య బృందాలు, అంబులెన్స్ లు, అత్యవసర సౌకర్యాలు, ఇతర సదుపాయాలు సిద్ధం చేసామని తెలిపారు. సదస్సుకు విచ్చేసిన ప్రముఖుకులు, ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ ప్రణాళిక రూపొందించామని, అలాగే సదస్సు ప్రాంగణంలో స్వచ్ఛత, నీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ జాతీయ సదస్సు ద్వారా మహిళా సాధికారితకు దారితీసే కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని, అన్ని శాఖల అధికారులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.




# చిత్తూరు అభివృద్ధికి సహకరించండి

**- పర్యాటక రంగానికి పెద్దపీట వేయండి**

**- రాష్ట్ర మంత్రి దుర్గేష్ విజ్ఞప్తి చేసిన చిత్తూరు 20వ డివిజన్ కార్పొరేటర్ అశోక్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రమైన చిత్తూరు నగర అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర పర్యాటక, సినీ టోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు విజ్ఞప్తి చేశారు చిత్తూరు కార్పొరేటర్ అశోక్.. అంతేకాకుండా పర్యాటక రంగానికి పెద్ద పీటవేయాలని విన్నవించారు. చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ ఆదేశానుసారం .. శనివారం తిరుపతి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ను చిత్తూరు నగర కార్పొరేటర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ నేతృత్వంలో చిత్తూరు ప్రగతి పథంలో పయనిస్తుందని.., పర్యాటక రంగానికి అనుకూలంగా ఉన్న చిత్తూరు జిల్లాను అన్ని రకాల అభివృద్ధి చేయాలని అశోక్ .. మంత్రికి తెలియజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్.. చిత్తూరు నియోజకవర్గ అభ్యున్నతికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. అదే సమయంలో జిల్లా కేంద్రమైన చిత్తూరును టూరిజం హబ్బుగా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోందన్నారు. అనంతరం కార్పొరేటర్ అశోక్ మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించి, అన్ని రకాల అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సూచనలతో తాను రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ కలిసినట్లు వివరించారు. పర్యాటక రంగాన్ని వృద్ధి చేసేందుకు అన్ని రకాల అనువైన ప్రాంతం చిత్తూరని.., ఇందుకు సహకరించాలని కోరుతూ తాను మంత్రికి వినత పత్రం సమర్పించినట్లు వివరించారు. చిత్తూరు సర్వతో ముఖాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తనకు తెలియజేసినట్లు 20వ డివిజన్ కార్పొరేటర్ అశోక్ తెలిపారు.

## గ్రామాల్లో ఆకస్మిక జ్వరాలపై దృష్టి పెట్టండి

మొదటిపేజీ తరువాయి

మరియు సచివాలయ సిబ్బంది వారు గ్రామాల్లో పారిశుధ్య పై దృష్టి చాలని చెప్పడం జరిగింది. తక్షణమే తిరుపతి జిల్లా వైద్య యంత్రాంగం డి ఎం డి హెచ్ ఓ స్పందించి అత్యవసర వైద్య సేవలు మరియు ప్రతిరోజు మండల గ్రామాల్లో వైద్యాధికారులు వైద్య క్యాంపైన్లను నిర్వహిస్తూ వైద్య బృందాలను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండవలసినదిగా మండల ప్రజలు కోరడం జరిగింది. జిల్లా యంత్రాంగం మండలాలకు సంబంధించినటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అదనపు వైద్య సిబ్బందిలను అలాగే అనేక రకాల జ్వరాలకు వైద్యానికి సంబంధించినటువంటి ఔషధాలను ఇప్పించవలసిందిగా మండల ప్రజలు చెప్పడం జరిగింది.

## సన్ షైన్ రేకుల పరిశ్రమలో ప్రమాదం..ఒకరు మృతి





**గూడూరు, మేజర్ న్యూస్** గూడూరు రూరల్ పరిధి లోని తుంగపాలెం వద్ద కలర్ షైన్ రేకుల పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంలో కార్మికుడు మృతి చెందారు. శనివారం ఉదయం జరిగిన ప్రమాదంలో పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంమే కారణం అన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించడం లేదన్న ఆరోపణలు తరచూ వింటూనే ఉన్న అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై కవరేజ్ కి వెళ్లిన మీడియా ప్రతినిధులపై కూడ పరిశ్రమ ప్రతినిధులు దురుసుగా ప్రవర్తించడంతో కంపెనీ గేటు ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు సర్దుబాటు చేసి లోపలికి వెళ్లేందుకు అనుమతి ఇచ్చినా ఫోటోలు తీయకుండా అడ్డుకున్నారు. ప్రమాదం లో గాయపడన వారికి ప్రైవేటు ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కిషోర్ బాబు తెలిపారు. మండల తహసీల్దార్ ప్రసాద్ తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ముక్కంటి సేవలో చంద్రకాళీ ప్రసాద మాతాజీ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా నంబూరు కాళీ వన ఆశ్రమ పీఠాధిపతులు యోగిని చంద్రకాళి ప్రసాద మాతాజీ శనివారం శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. శిష్య బృందంతో కలిసి ఆలయానికి విచ్చేసిన పీఠాధిపతులకు ఆలయ అధికారులు వారికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శించుకున్న పీఠాధిపతులు తిరిగి ఆశ్రమాన్ని బయలుదేరు వెళ్లారు. కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈవో మోహన్, ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, శుక బ్రహ్మాశ్రమం మేనేజర్ వరప్రసాద్ పాల్గొన్నారు.






## కళఉత్సవ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జిల్లాస్థాయిలో మొదటి బహుమతి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్‌లో కళ ఉత్సవ్ 2025 నిర్వహించిన నాదస్వరం నందు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జిల్లాస్థాయిలో మొదటి బహుమతి సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు శేఖర్ తెలిపారు. విద్యార్థి రిషిత నాగదీపిక వైశాలి భవానీలకు మొదటి బహుమతి సాధించారు. మీరు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కళ ఉత్సవ్ పోటీలకు అర్హత సాధించారు. గైడ్ టీచరుగా వేణుగోపాల్ కన్నయ్య చిత్ర జయదేవ్ వ్యవహరించారు. ఈ బహుమతి సాధించడం పట్ల వారిని ఘనంగా సన్మానించారు.

## అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ ఆర్.ఆర్.ఆర్ స్వాగతం పలికిన తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి



**రేణిగుంట, మేజర్ న్యూస్:** తిరుపతి వేదిక జరగనున్న జాతీయ మహిళా సాధికారత సదస్సులో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కు స్వాగతం పలికిన తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, టీ.టి.డి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి రేణిగుంట విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికారు.

# నరసింగరాయనిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడికి రాష్ట్రస్థాయి అవార్డు



**చిత్తూరు ప్రతినిధి, అర్బన్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, అత్యుత్తమ పురస్కారం, ప్రశంసాపత్రం అందుకున్న నరసింగరాయనిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శరత్ చంద్రని, భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, బీజేపీ చిత్తూరు సెంట్రల్ అధ్యక్షులు షణ్ముగం, మండల ఉపాధ్యక్షులు ఈశా గణేష్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న శరత్ చంద్ర రాష్ట్రస్థాయి గుర్తింపు పొందడం గర్వకారణమని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులకు మార్గదర్శకత్వం వహిస్తున్న శరత్ చంద్ర కృషి ప్రశంసనీయం అని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, విద్యావేత్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిన 29 మందికి జరిమానా

**- ట్రాఫిక్ సిఐ లక్ష్మీనారాయణ**



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** మద్యం తాగి వాహనాలు నడిపిన 29 మందిని చిత్తూరు పోలీసులు పట్టుకొని కోర్టులో ప్రవేశపెట్టారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్ డివిజన్ డి.ఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ శుక్రవారం సాయంత్రం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో మద్యం మత్తులో వాహనాలు నడిపిన 29 మంది డ్రైవర్లు అదుపులోకి తీసుకోబడ్డారు. ఈ సందర్భంగా వీరిని శనివారం ఉదయం చిత్తూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టగా, జడ్జి కుమారి ఉమాదేవి ప్రతి ఒక్కరికి రూ.10,000 చొప్పున జరిమానా విధించారు. మొత్తం జరిమానా రూ.2,90,000గా వసూలైంది. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... "రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. మద్యం సేవించి వాహనం నడపడం మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదకరం. ఇలాంటి ఉల్లంఘనలకు గణనీయమైన జరిమానాలు, శిక్షలు తప్పవు" అని హెచ్చరించారు. సంబంధిత చట్టం ప్రకారం సెక్షన్ 185 క్రింద మొదటి సారి నేరం చేస్తే రూ.10,000 జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా రెండింటినీ విధించవచ్చు. రెండవ సారి నేరం చేస్తే రూ.15,000 జరిమానా లేదా మూడు సంవత్సరాల జైలు శిక్ష లేదా రెండింటినీ విధించే అవకాశం ఉంది. కాబట్టి వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఆయన సూచించారు.



# ఛాయాపురంలో శని త్రయోదశి

**- పూజలు పోటెత్తిన భక్తులు**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాయల్ చెరువు సమీపంలోని చాయాపురంలో వెలిసి ఉన్న శనేశ్వరాలయంలో శనివారం శని త్రయోదశి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజలకు పరిసర గ్రామాల నుంచి భక్తులు పోటెత్తారు ఆలయ ధర్మకర్త ఉంగరాల సుబ్రహ్మణ్య శర్మ స్వామి వారికి తైలాభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలు నూతన వస్త్రాలు స్వామివారిని అలంకరించారు. ఈ నేపథ్యంలోనే శని నివారణ హెూమాలు గోపూజ నిర్వహించారు. త్రయోదశ పూజలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.

# శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు కొత్త పాలకమండలి నియామకం

**- బోర్డు చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి గ్రామ దేవత అయిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు కొత్త పాలకమండలిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు మొక్కల చంద్రశేఖర్ రెడ్డి ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా నియమితులయ్యారు. అదేవిధంగా మరో 11 మంది సభ్యులను పాలక మండలిలో భాగస్వాములుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరి పదవీకాలం రెండేళ్లపాటు కొనసాగనుంది. కొత్తగా నియమితులైన సభ్యులు:ఆర్. వెంకటముని,ఎం. గోపీనాథ్, కే. దుర్గా, డి. మునిరత్నమ్మ, పి. పాపమ్మ జి. దేవి, ఎం. గోపాల్ రెడ్డి, యు. భారతి, ఎం. యోగానంద, బి.వి. స్వప్న ఎక్స్-అఫీషియో సభ్యురాలిగా పి. పద్మావతి ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డు చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి మరియు సభ్యులు కలిసి పాలకమండలి నియామకానికి సహకరించినందుకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కి కృతజ్ఞతలు తెలిపారు. నూతన పాలకమండలి నియామకం పట్ల ప్రాంతీయంగా పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

**- అంగన్వాడీ సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు**



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం ప్రాజెక్టులో మినీ అంగన్వాడీల సమావేశం శనివారం తుంసిలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలు పోరాటాలతోనే పరిష్కారం అవుతున్నాయి. గతంలో అనేక పోరాటాలు చేసిన సందర్భంగా ప్రభుత్వ జిఓ లు వచ్చినాయి. కొన్ని జీవోలు ఇచ్చారు ఆ జీవోల కోసం మళ్లీ పోరాటాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది ప్రస్తుతం కూడా మినీ అంగనవాడిని మెయిన్ అంగన్వాడీలుగా చేయాలని పదే పదే పోరాటం చేసిన ఫలితంగానే ప్రస్తుత ప్రభుత్వం జీవో ఇచ్చి దీనిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని ఐసిడిఎస్ అని సమస్తాగతం చేసి అంగన్వాడీ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో కూడా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సి ఐ టి యు పోరాడుతూనే ఉంటుందని తెలిపారు సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రమ్మ శోభ లతో పాటు అంగన్వాడీలు పాల్గొన్నారు.

# రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ గొల్ల చెంగమ్మ వీధిలో కాపురం ఉన్న ధీరజ్ కృష్ణ మొదటి పుట్టినరోజు సంధర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వృద్దుల మధ్యలో జన్మదిన వేడుకలను వారి తల్లిదండ్రులు సాయి కృష్ణ, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, మామ సాయి గణేష్, పిన్ని ధర్మిత, తాత చంద్ర, అవ్వ జ్యోతి, మల్లేశ్వరి, అమ్ములు, పద్మావతి, భరత్, కుమార్, వృద్ధులు రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఈనెల 14వ తేదీ ఆదివారం జరుగుతుందని, సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బిఎంఎస్ క్లబ్ ఆవరణంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని, ఈ శిబిరానికి మండల నలుమూల నుండి కంటి సమస్యలు ఉన్నవారు వచ్చి ఉచితంగా పరీక్షించుకోవచ్చని తెలిపారు.

# ఉపాధ్యాయులందరూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**- ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులందరూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శంగా తీసుకోవాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం నగరం లోని ఎస్ టి యు జిల్లా కార్యాలయంలో ఎస్ టి యు నాయకుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవం నాడు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పురస్కారాన్ని అందుకున్న నౌషాద్ అలీ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు గోపీనాథ్ రెడ్డి,సుబ్రహ్మణ్యం నాయుడు, కమలాపతి, మీనాక్షి, ప్రసన్న కుమారి,



ప్రసన్న లక్ష్మి, ఆనందయ్య విశ్రాంత ఉపాధ్యాయులు త్యాగరాజులు నాయుడు,అమర్నాథ్ రెడ్డి, వాసు, గంగాధరం, గుణశేఖరన్, బాలచంద్రారెడ్డి సీనియర్ ఉపాధ్యాయులు జార్జ్, ప్రమీల కుమారి, సుల్తాన్, సల్మా, రామకృష్ణ, భాషా, లక్ష్మీపతి, గణపతి, ఉమాపతి, విజయ్ కుమార్ తో పాటు మరో 25 మంది ఉపాధ్యాయులను ఘనంగా దుస్సాలువతో సత్కరించి, బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ టి యు చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులందరూ బోధన నైపుణ్యాలను పాటించి విద్యార్థుల్ని తీర్చిదిద్దాలని తెలిపారు. అనంతరం ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, మైసూరు, బెనారస్ యూనివర్సిటీ వైస్ చాన్సిలర్ గా, ఇంగ్లాండ్ కేంబ్రిడ్జి యూనివర్సిటీ గెస్ట్ లెక్చరర్‌గా ఎంతోమంది విద్యార్థులకు మార్గదర్శకులు అయ్యారని, ఉపాధ్యాయులందరికీ ఆదర్శప్రాయుడుగా, మొదటి ఉపరాష్ట్రపతిగా దేశానికి ఎంతో సేవలు అందించారని వారి జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఉపాధ్యాయులందరికీ గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# నగరవనంలో నడకదారిని బాగు చేయండి



**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** స్థానిక నంది సర్కిల్ నుండి అలిపిరికి వెళ్లే దారిలో ఉన్నటువంటి "దివ్యా రామం" అనే నగరవనం చాలా ప్రాముఖ్యత సంతరించుకున్నదని, అలాంటి నగరవనాన్ని మరింత బాగు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అన్నారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..నగరవనం లోని నడకదారిలో రాళ్లు తేలి నడకదారులకు, ముఖ్యంగా సీనియర్ సిటిజన్ లకు చాలా ఇబ్బందిగా ఉన్నదన్నారు. వర్షం వల్ల ఏర్పడిన గుంటలను పూడుస్తున్నప్పటికీ రాళ్ళను కూడా తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఇక్కడ షటిల్ ఆడుతున్న కోర్టులు ఎక్కువగా ఉన్నందున ఆ కోర్టులను అభివృద్ధి చేయాలని కోరారు. భారత ప్రజాతంత్ర యువజన సంఘం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.నరేంద్ర తో కలిసి తాను నగర వనంలోని సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. వర్షానికి కోతలకు గురైన నడక దారిని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నడకదారిని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. నడకదారి చుట్టూ గార్డెన్ ఏర్పాటు చేస్తే మరింత ఆహ్లాదకరంగా ఉంటుందని తన అభిప్రాయం వెల్లడించారు.

# ఎంవి రావు ఫౌండేషన్ కు ప్రజాసేవ రత్న పురస్కారం



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని చెందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు, ముప్పవరపు ఆదిలక్ష్మి దంపతుల పేరిట ఏర్పాటుచేసిన ఎం వి రావు ఫౌండేషన్ కు శనివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలోని కెమిస్ట్ అండ్ రిజిస్ట్ మెడికల్ అసోసియేషన్ హాల్లో స్థానిక జయ జయ సాయి ట్రస్ట్ వారి సౌజన్యంతో ప్రజాసేవ రత్న పురస్కారం జరిగింది. జాతీయస్థాయి గుర్తింపు పొందిన జయ జయ సాయి ట్రస్ట్ నిర్వాహకు లు పూసపాటి బాలాజీ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాలలో సేవా రంగంలోనూ ఉపాధ్యాయ వివిధ కళా కారులను గుర్తించి 2025 శ్రీ సాయి ప్రజాసేవ రత్న అవార్డులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. చెందోడు గ్రామంలో పదవీ విరమణ చేసిన, అధ్యాపకునిగా శ్రీ విద్యా వికాస్ పాఠశాల యాజమాన్య సభ్యులుగా ఉన్న దివంగత ముప్పవరపు వెంకటేశ్వరరావు 2008లో మరణించిన అనంతరం వారి కుటుంబ సభ్యులు 2009లో ఎంవి రావు ఫౌండేషన్ నిర్వహించి నెల్లూరు తిరుపతి జిల్లా ల వ్యాప్తంగా 10500 కార్యక్రమాలు 2022 వరకు నిర్వహించారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు ముప్పవరపు ఆదిలక్ష్మి వచ్చే ప్రభుత్వ పెన్షన్ ద్వారా నిస్వార్థంగా విద్య వైద్య రంగాలతో పాటు విద్యార్థులకు చేయూత ప్రతిభావంతులకు పురస్కారాలు నిర్వహించి పలువురు ప్రశంసలు మన్ననలు పురస్కారాలు అందుకున్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణానికి చెందిన జై జై సాయి ట్రస్ట్ వారు ప్రజాసేవ రత్న అనే అవార్డును ప్రశంసా పత్రాన్ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ కృష్ణ, సెక్రెటరీ విజయలక్ష్మి లను ఈ పురస్కారము అందజేసి సత్కరించారు. అనంతరం ఫౌండేషన్ నిర్వాహకులు రాజ్యలక్ష్మి, సుధారాణి పద్మజ సాంబశివరావులు నిర్వాహకులతో కలిసి లీలామోహన్ కృష్ణను విజయలక్ష్మిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ, శిరిడీకి చెందిన దత్త సాయి అన్నప్రసాదం చైర్మన్ మద్ది రమేష్ బాబు దంపతులు, చిలకలూరిపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కరిముల్లా, చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ రహంతుల్లా, డాక్టర్ సుష్మ, హైదరాబాదుకు చెందిన కరోనా సైంటిస్ట్ ఆచార్య తో పాటు సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

# మారిషస్ ప్రధానమంత్రి రానున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లపై సమీక్ష

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మారిషస్ ప్రధానమంత్రి నవీన్‌చంద్ర రాంగులం సెప్టెంబర్ 15వ తేదీన తిరుపతిలోని రామాపురంలోని



బ్రహ్మరిషి ఆశ్రమాన్ని సందర్శించి అనంతరం తిరుమల శ్రీవారి దర్శనం చేసుకోనున్న నేపథ్యంలో మారిషస్ ప్రధానమంత్రి పర్యటన ప్రదేశాలలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయంలో (ముందస్తు భద్రత లైజన్) భాగంగా రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, సంబంధిత అధికారులతో మారిషస్ ప్రధాని పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ మార్షస్ ప్రధాని సెప్టెంబర్ 15న ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గాన తిరుపతిలోని రామాపురంలో ఉన్నటువంటి బ్రహ్మరిషి ఆశ్రమాన్ని సందర్శించి, అనంతరం రోడ్డు మార్గాన బయలుదేరి తిరుమల చేరుకుని శ్రీవారిని దర్శించుకుంటారని అనంతరం తిరిగి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు. వైద్యారోగ్య శాఖ వారు అంబులెన్స్, స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు అమర ఆసుపత్రి, నారాయణాద్రి ఆస్పత్రి హాస్పిటల్ వైద్య సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలలో విధులు నిర్వహించాలని తెలిపారు. అంబులెన్స్, ఫైర్‌సేఫ్టీ తదితరాల ఏర్పాటుపై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, బ్రహ్మరిషి ఆశ్రమం అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, ఎయిర్పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.



# నేడు తిరుపతిలో జరగనున్న జాతీయ మహిళా సాధికారత సదస్సు కోసం అంతా సిద్ధం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నేడు రేపు తిరుపతిలో జరగనున్న జాతీయమహిళా సాధికారత సదస్సు కోసం భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఆహ్వానితులైన మహిళా ప్రతినిధులు వివిధ రంగాల ప్రతినిధుల సౌకర్యార్థం ప్రభుత్వం 220 వాహనాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మార్గదర్శకంలో ఈ సదస్సుకి ఏర్పాటు చేయబడిన వాహన డ్రైవర్లతో రవాణా శాఖ అధికారులు కలెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు ప్రాంతీయ రవాణా శాఖాధికారి కొర్రపాటి మురళీమోహన్ ఈ సమావేశంలో పాల్గొన్న డ్రైవర్లకు క్రమశిక్షణతో విధేయత, అంకిత భావంతో సురక్షితమైన డ్రైవింగ్ చేయాలని, మహిళా ప్రతినిధుల ప్రతిష్టకు భంగం కలగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. విచ్చేసిన ప్రతినిధులతో మర్యాదపూర్వకంగా మెలగాలని మంచి వేషధారణతో మెలగాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు, ప్రమాణాలను విధిగా పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఈ చర్యల ద్వారా ప్రభుత్వ ప్రతిష్ట నిలబడి సదస్సు విజయవంతం కావాలని డ్రైవర్లకు స్పష్టమైన మార్గదర్శకత్వం అందించారు.





# స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి ఘనంగా స్వాగతం

**రేణిగుంట/తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో జరగాబోయే జాతీయ మహిళా సాధికారత సదస్సులో పాల్గొనేందుకు శనివారం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీస్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేరుకున్నారు. విమానాశ్ర యంలో ఆయనకు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్రపార్టీ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, శాప్‌చైర్మన్ రవి నాయుడు, తిరుపతి గంగమ్మ గుడిచైర్మన్ మహేష్ యాదవ్‌లు ఘన స్వాగతం పలికారు.



# అంతర్జాతీయ స్థాయిలో సాంప్రదాయ కళలకు గుర్తింపు తేవడమే లక్ష్యం

### శిల్ప కళాకారుల ప్రతిభకు పురస్కారాలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** హస్త కళాకారుల జీవన ప్రమాణాలు మెరుగుపెడితేనే ఆ కళలకు భవిష్యత్తు తరాలకు అందుబాటులోకి తేవడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే లేపాక్షి లక్ష్యమని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. శనివారం విజయవాడ అమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించిన లేపాక్షి హ్యాండీక్రాఫ్స్ డిజైన్ పోటీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రానికి చెందిన ప్రతి ఉత్పత్తికి జిఐ సాధించేలా కృషి చేస్తామన్నారు. శిల్ప కళాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే వేదికగానే లేపాక్షి అవార్డులు నిలుస్తాయన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ప్రశంస పత్రాలతో పాటు క్యాష్ అవార్డులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ప్రధాన కార్యదర్శి సిసోడియా, మేనేజింగ్ డైరెక్టర్ విశ్వమనోహరన్ పాల్గొన్నారు.



# శనీశ్వర స్వామికి తైలాభిషేకం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వర స్వామికి శనివారం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయంలోని స్వామివారికి తైలాభిషేకం జరిపారు. విశేష అలంకరణల అనంతరం హారతులు, పూజలు నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.



# ప్రపంచాన్ని శాసించేది దేశ యువతే

**పరిశోధన, పబ్లికేషన్ రంగాలల్లో భారత్ 3వ స్థానం**

**ఇన్నోవేషన్లపై యువత దూసుకుపోతోంది**

**ఎన్ఎస్ఏపీ సభ్యులు సతీష్ రెడ్డి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారత దేశంలో యువత ఆధునిక సాంకేతి విజ్ఞానాన్ని విరివిగా వినియోగించుకుంటూ ప్రపంచ దేశాలను శాసించే స్థాయికి ఎదుగుతోందిని నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యులు, ఏపీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ జి సతీష్ రెడ్డి అన్నారు. కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఇన్స్పైరింగ్ మైండ్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథి విచ్చేసి ప్రసంగించారు. భారతదేశం అత్యంత శక్తివంత దేశంగా గుర్తింపబడడానికి కారణం మన దేశంలో మెరుగైన విద్య అవకాశాలు పెరగడం, నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వం వైపు నుండి ఆదరణ లభించడం, పరిశోధకుల లక్ష్యాలకు అనుగుణంగా ప్రభుత్వాల చేయూతతో నేడు అన్ని రంగాలలో భారతదేశం విజయవంతంగా ముందుకు వెళుతుందన్నారు. ఆయుధాలను దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతులు చేసే స్థాయికి భారత్ ఎదగడం గర్వకారణమన్నారు. దేశంలో జరుగుతున్న పరిశోధనల వివరాలను, పరిశోధనల వలన



ఎలాంటి లక్ష్యాలు భారత యువత చేరుకుంది అన్న విషయాలను విశదీకరించారు. భారతదేశంలో విద్యా ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని. దీంతో ప్రతి ఏడు 15 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు వివిధ కళాశాల నుండి పట్టాలు పొంది ఉన్నత స్థాయిలో 90శాతం మంది ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. గతం కంటే నేడు ఇంజనీరింగ్ విద్యకు చాలా తేడా ఉందని, నూతన పరిశోధనలు, ఉన్నత విద్యలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా ఆవిష్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ఆయా ప్రాంతాల్లోని విద్యార్థులకు పరిశోధనల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ఇంక్యుబేషన్ సెంటర్లను ప్రారంభించడం జరిగిందన్నారు. వీటి ఫలితంగా ప్రపంచంలో ఎక్కడా లేని నూతన ఆవిష్కరణ చేయాలన్న సంకల్పం భారత విద్యార్థుల్లో ఏర్పడిందన్నారు. ఇందుకు అనుగుణంగా దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాలకు సంబంధించి పరిశోధనలు జరపడానికి ఔత్సాహిక పరిశోధకులకు ప్రభుత్వం తగినన్ని నిధులు మంజూరు చేసి ప్రోత్సహిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంలోని స్కిల్ వర్కర్ల శాతంలో 40శాతం మంది భారత యువతే ఉంటారన్నారు. అతిపెద్ద ఆర్థికదేశంగా రాబోయే రోజుల్లో ప్రపంచం ముందు భారతదేశం ఆవిష్కృం కానుందని చెప్పారు. డీఆర్డీఓకు సంబంధించి భారత యువత తీసుకొచ్చిన నూతనఆవిష్కరణలను వివరించారు.

**లక్ష్యంవైపు యువత అడుగులు వేయాలి...** కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచన శక్తి పెంచుకోవాలన్నారు. సమయం చాలా విలువైనదని, ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకుని ఆ దిశగా విద్యార్థులు శ్రమించాలన్నారు. డాక్టర్ సతీష్‌రెడ్డి జీవితం ప్రతివిద్యార్థికి ఆదర్శనీయమన్నారు. అనంతరం డాక్టర్ జి.సతీష్‌రెడ్డిని కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ మన్నెం అరవిందుకుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వాసు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత అంటే ఇదేనా?



**వి.కోట, మేజర్‌న్యూస్:** పట్టణంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను విజయవంతం చేసే విషయంలో కొంతమంది అధికారులు, ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగులు, పంచాయితీ కార్యదర్శులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. పలు ప్రభుత్వ శాఖలలో అవినీతికి అగ్ర తాంబూలం ఇస్తూ ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. ముఖ్యంగా వి.కోట మండలంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారుల తీరు అనేక విమర్శలకు దారి తీసేలా ఉంది. వైసీపీ ప్రభుత్వంలో గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరించారు. పంచాయతీలకు వచ్చిన నిధులను సైతం పక్కదారి పట్టించి కనీసం గ్రామాల్లో బ్లీచింగ్ కూడా కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోయింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాల ఫలాలను అర్హత కలిగిన ప్రతి పేదవానికి అందించడంతో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది.

**అభాసుపాలవుతున్న అద్భుత కార్యక్రమం...** పారిశుద్ధం మెరుగునకు ప్రత్యేక చర్యలను చేపడుతుంది. ఈ క్రమంలోనే స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని వీధుల్లో ఎప్పటికప్పుడు చెత్త సేకరించడం, మరుగునీటి నిల్వలు లేకుండా చూడడం, తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి గ్రీన్ అంబాసిడర్లకు అందజేయడం, ప్రతి శుక్రవారం ఫ్రైడే.. డ్రైడే కార్యక్రమం నిర్వహించడం, ప్రతి మూడవ శనివారం ద్వారా పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం చేస్తూ వస్తుంది. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుంటు న్నప్పటికీ కొంతమంది అధికారులు, పంచాయితీ కార్యదర్శులు స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నారు. దీంతో వి.కోట మేజర్ గ్రామపంచాయతీలో ఎక్కడపడితే అక్కడ చెత్త ఉండడం,పారిశుద్ధం తాండవిస్తూ ప్రజలు రోగాల బారిన పడుతుండడం జరుగుతూ వస్తుంది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఈ కార్యక్రమం ఉద్యమంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్



కుమార్ పదేపదే అధికారులకు సూచిస్తూ కార్యక్రమా నిర్వహణ విషయంలో ఎక్కడైనా నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరికలు సైతం చేస్తూ వస్తున్నారు. అయితే సచివాలయాలకు పరిమితమైపోతున్న కొంతమంది పంచాయితీ కార్యదర్శులు అసలు గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ప్రస్తుత వర్షాకాలంలో చెత్త నిల్వలు ఉండడం, మరుగునీరు ముందుకు పారే వీలు లేక దుర్గంధ భరితంగా ఉన్న పరిస్థితులలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### గుట్టలు గుట్టలుగా కట్టు కాలువలో వ్యర్థాలు

వి.కోట మేజర్ గ్రామపంచాయతీలో గంగమ్మ ఏరు, కట్టుకాలువ లో చెత్తతో పాటు మాంసపు వ్యర్థాలు ప్లాస్టిక్ గోతం సంచులకు నింపి గుట్టలు గుట్టలుగా పడేసి ఉన్నారు. నెలల తరబడి గుట్టలుగా ఉన్న ఆ వ్యర్థాల నుండి దుర్గంధం వెదజల్లుతుంది. నిత్యం ప్రయాణికులు, వాహన దారుల రాకపోకలతో రద్దీగా ఉండే వి.కోట పట్టణం ఆంజనేయ స్వామి దేవాలయం పరమట వైపు కట్టు కాలువలో బ్రిడ్జి వద్ద టన్నుల కొద్దీ గుట్టలుగా పడేసి ఉన్న వ్యర్థాలతో కిలోమీటర్ల దూరం కంపు కొడుతోంది. స్వచ్ఛమైన జలాలతో నిండి ఉండే గంగమ్మ ఏరు కట్టు కాలువ ఇలా మాంసపు వ్యర్థాలు, చెత్త నిల్వలతో దుర్గంధ భరితంగా మార్చి వేయడంతో మూగజీవాలు, పశువులు ఆ దుర్గంధపు నీటితోనే దాహం తీర్చుకోవాల్సి వస్తుంది. మరోవైపు ఆ జలాలన్నీ కూడా భూగర్భంలో కలిసిపోతు న్నడంతో పలు మంచినీటి పథకాలు సైతం ఉప్పునీరుగా మారిపోతున్నాయి. ఆ కాలువ నీరు ఆయా గ్రామాల చెరువులకు చేరుతుండడం వల్ల వ్యవసాయమే జీవనా ధారంగా బ్రతుకుతున్న మురుగునీటి కాలువగా మారి ఉన్న గంగమ్మ ఏరు కట్టు కాలువ రైతులు సైతం తీవ్రంగా నష్టపోతున్నారు. మత్స్య సంపద సైతం అంతరించిపోతున్న పరిస్థితి కనబడుతుంది. వి.కోట మేజర్ గ్రామంలో చెత్త సేకరణ చేపట్టకపోతుండడా వల్ల పలువురు వ్యాపార స్తులు, ప్రజలు సైతం కట్టు కాలువ కాలువను డంపింగ్ కేంద్రం మార్చుకున్నారు. నెలల తరబడి అక్కడ వ్యర్థాలతో గుట్టలు గుట్టలుగా బస్తా పడవేసి ఉంటే కనీసం పంచాయితీ కార్యదర్శి అటువైపు వెళ్లి పరిశీలించిన దాఖలా లేవు. పారిశుద్ధం నిర్వహణ విషయంలో పంచాయతీ కార్యదర్శి ప్రదర్శిస్తున్న నిర్లక ప్రజలతో పాటు రైతులకు శాపంగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నా వి.కోట కట్టుకాలువ, గంగమ్మ ఏరు కాలువలోకి మరుగు నీటిని సైతం వదిలేస్తుండడం వల్ల స్వచ్ఛమైన జలా దుర్గంధంగా మారిపోయి కాలువలో ప్రవహిస్తున్నాయి. జిల్లాస్థాయి ఉన్న అధికారులు ఇక్కడ చోటు చేసుకున్న పరిస్థితులపై పరిశీలన జరిపి అవసరమైన వంటి చర్యలు చేపట్టకపోతే స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నీరు కారుపోవడంలో సందేహం లేదు.

## నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతి రాక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలో నేడు జరగనున్న జాతీయ మహిళ సాధికారిక సదస్సుకు రానున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉదయం 9 గంటలకు తిరుపతి నగరంలోని తనపల్లి రోడ్ హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వాగతం పలుకుతారు. ఉదయం 9:20 గంటలకు హెలిప్యాడ్ నుంచి బయలుదేరి, 9:32 గంటలకు కొర్లగుంట శ్రీకన్వెన్షన్ వద్దకు చేరుకుని వివాహ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 9:55 గంటలకు అక్కడినుంచి బయలుదేరి, 10:05 గంటలకు రాహుల్ కన్వెన్షన్ సెంటర్, తిరుపతికి చేరుకుంటారు. 10:05 నుండి 10:20 వరకు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు. 10:20 గంటలకు లోక్‌సభ స్పీకర్‌ని ఆహ్వానించి, 10:25 గంటలకు పార్లమెంటరీ శాసనసభ కమిటీల చైర్పర్సన్లతో సమూహ ఫోటోలో పాల్గొంటారు. 10:30 గంటలకు పార్లమెంటరీ శాసనసభ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మహిళా సాధికారతపై జాతీయ సదస్సులో పాల్గొని మధ్యాహ్నం1 గంటల వరకు కొనసాగుతారు. మధ్యాహ్నం 1 నుండి 2 వరకు అధికారిక భోజన విరామం ఉంటుంది. మధ్యాహ్నం 2గంటలకు రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నుంచి బయలుదేరి, 2:05 గంటలకు తిరుపతి తనపల్లి రోడ్ హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2:15 గంటలకు హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి, సాయంత్రం 3:45 గంటలకు తాడేపల్లి మండలంలోని ఉండవల్లి గ్రామం నివాసం వద్ద హెలిప్యాడ్ చేరుకుంటారు.

## నిధుల వినియోగంలో నాయకులను సంప్రదించండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో ఇరిగేషన్‌లో అభివృద్ధి కోసం నాయకులను కలుపుకుని పోతూ సాగునీటి చెరువులు అభివృద్ధి చేయాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్‌ఖ అధికారులు, సాగు నీటి సంఘం అధ్యక్షులు పార్టీ నాయకులతో కలిపి సమన్వయ సమావేవం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోఆర్ఆర్ఆర్



(రిపేర్లు-రెన్యువేషన్-రిస్టోరేషన్) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60-40 శాతం వంతును నిధులు మంజూరు చేస్తాయని నియోజకవర్గంలో ప్రతి చెరువు ఈ పథకంలోకి వచ్చే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఇందులో ఏవైన సాంకేతిక సమస్యలు ఉన్నా ఇరిగేషన్ అధికారులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. నాయకులు కూడ అధికారులకు సహకరించి గ్రామాల్లో అభివృద్ధి చేసుకోవాలన్నారు. సమావేశంలో బూధనం, తొణుకుమాల గ్రామాల నుంచి 100 కుటుంబాలకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డిని ఎంఎల్ఏ అభినందించారు. ఈ సమావేశంలో నాయకులు తానంకి నానాజి, నల్లపరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, వినోధ్‌రెడ్డి, దశరధరామిరెడ్డి, పులిమి శ్రీనివాసులు, దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లురాజు, పలగాటి సంపత్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో సాగునీటి సంఘ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## గురజాల ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోంది

**త్వరలో చిత్తూరులో పర్యటిస్తా**

**ఉప సభాపతి కె. రఘురామకృష్ణమరాజు**

**ఉపసభాపతికి ఘన స్వాగతం పలికిన చిత్తూరు తెదేపా శ్రేణులు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉపసభాపతి కె.రఘురామ కృష్ణమ రాజుకు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో చిత్తూరు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. బెంగళూరు నుంచి తిరుమలకు వెళుతూ శనివారం సాయంత్రం చిత్తూరు శివారు ఇరువారం బైపాస్ రోడ్డు వద్ద వచ్చిన ఉపసభాపతికి భారీ గజమాల, పుష్పాలతో స్వాగతం పలికారు. ఉపసభాపతి మొదటిసారిగా చిత్తూరు వచ్చిన నేపథ్యంలో భారీగా తెదేపాశ్రేణులు తరలివచ్చి ఆత్మీయస్వాగతం పలికారు. భారీ గజమాలను క్రేన్ సహాయంతో ఉపసభాపతి కె.రఘురామ కృష్ణమరాజు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వేశారు. ఉపసభాపతి మాట్లాడుతూ తిరుపతిలో జరిగే మహిళా ఎమ్మెల్యేల సదస్సుకు హాజరుకావడానికి వెళుతూ ఇలా తక్కువ సమయంలో చిత్తూరుకు రావాల్సి వచ్చిందని, అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత ఒక రోజంతా చిత్తూరులో పర్యటించే విధంగా మళ్లీ వస్తానన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చాలా మంచి పనులు చేస్తున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అభినందించారు. కచ్చితంగా మరొక్కసారి చిత్తూరుకి వచ్చి ప్రతి ఒక్కరిని కలుస్తానన్నారు. భారీగా తరలివచ్చి తనపై అభిమానం చూపించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ కె.రమేష్ నాయుడు, తెదేపా నాయకులు వెంకటేష్ యాదవ్, కాజూరు బాలాజీ, ఈశ్వర్, నరేష్‌చౌదరి, నళిని తిరుకుమరన్, పచ్చయప్ప, శశి, వరలక్ష్మి, లీలావతి భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోర్ట్ ఆవరణలో మెగా లోక్ అదాలత్

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్ మాట్లాడుతూ కేసుల సత్వర పరిష్కారానికి లోక్



అదాలత్ ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందని, లోక్ అథాలత్ ద్వారా కేసు పరిష్కరించుకుంటే హైకోర్టులో రిట్ వేసుకుంటే తప్ప దానిపై అప్పీల్ కూడా ఉండదని తెలిపారు. చిన్న చిన్న గొడవలతో కేసులు పెట్టుకొని కోర్టుల చుట్టూ సంవత్సరాల తరబడి తిరుగుతూ ఉంటారని, ఇరు వర్గాల వారు మాట్లాడుకొని లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకుంటే ఇద్దరూ విజయం సాధించినట్లేనని పేర్కొన్నారు. అనంతరం రాజీ కుదుర్చుకున్న కక్షిదారులకు లోక్ అదాలత్ అవార్డులను అందజేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బివి సులోచన రాణి, ఏపీపీ లక్ష్మీనారాయణ, బార్ వైస్ ప్రెసిడెంట్ పి.హరి ప్రసాద్, న్యాయవాదులు పార్వతయ్య, కోటేశ్వరరావు, మహబూబ్ బాషా, పోలీసు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.



## టీటీడీ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా దేవాదాయశాఖ సెక్రటరీ హరి జవహర్ లాల్, బోర్డు సభ్యులుగా సుదర్శన్ వేణు శనివారం శ్రీవారి ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఈవో అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వన వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి శనివారం. పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## విద్యార్థులకు ఉచిత వైద్యపరీక్షలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం కె.సి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ మంజునాథ్ ఆధ్వర్యంలో శాంతిపురం మండలం, పరమహంస యోగానంద స్కూల్ నందు పాఠశాల సిబ్బంది, విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు బిపి,షుగర్,ఇసిజి, ఉచితంగా చేసి వారికి మందులు పంపిని చేసారు. విద్యార్థులకు వర్షా కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ క్యాంపులో డాక్టర్ మేజర్ కొండ రెడ్డి, నోమిక, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో హిందీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో అద్భుతంగా హిందీ కవుల వేషధారణతో వచ్చి నాటికలు,నాట్యాలతో దేశ అధికార భాష అయిన హిందీ గొప్పతనాన్ని గురించి అందరికీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యాలయ ప్రిన్సిపల్ హుస్సేన్ ఉప ప్రధానోపాధ్యాయులు పార్థివులు హిందీ భాష గొప్పదనాన్ని గురించి మన భారత దేశ అధికార భాషగా గుర్తింపు తెచ్చుకోవడానికి గల కారణం స్వాతంత్రానంతరం హిందీకి జాతీయ భాషగా గుర్తింపు ఇవ్వడం జరిగింది అని వివరిస్తూ, మన మాతృభాషతోపాటు జాతీయ భాషను కూడా నేర్చుకోవాలని, దానికి ఉన్నత స్థానం ఇవ్వాలని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని హిందీ శాఖకు చెందిన ఉపాధ్యాయులు షఫీ, ఇర్ఫాన్, నాగమణి, ఉదయారాణి ఎంతో చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు విద్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.




## రాష్ట్రస్థాయి పోటీలకు గంగమాంబాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఎంపిక



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం డైట్ కళాశాల లో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో గంగమాంబాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిబ కనబరిచారు త్రిమితీయ దృశ్య కళలలో పదవ తరగతి చదువుతున్న ఆదిత్య, వాసు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. వీరు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు గైడ్ టీచర్ గుణశేఖర్ తెలిపారు. ప్రధానోపాధ్యాయులు లలిత,ఉపాధ్యాయ బృందం విజేతలను అభినందించారు.

## విశ్వం విద్యా సంస్థలకు ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విశ్వం సైనిక్ నవోదయ కోచింగ్ ఇన్స్టిట్యూట్కు "బెస్ట్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ది ఇయర్ 2025" ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు లభించింది. ఈ మేరకు శనివారం బెంగుళూరు వేదికగా జరిగిన భారతీయ శిక్షణ రత్న అవార్డులు-2025 కార్యక్రమంలో భాగంగా ఈ వార్డును ఆ సంస్థ ప్రతినిధులు మాజీ సుప్రింకోర్టు న్యాయమూర్తి సంతోష్ హెగ్డే, ప్రముఖ విదాయవేత్త రంజన రజోర శర్మ చేతుల మీదుగా విశ్వం విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్ విశ్వ చందన్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహకులు మాట్లాడుతూ విద్యా రంగంలో విశ్వం నిరంతరం చూపిస్తున్న ఉన్నత ప్రమాణాలు, క్రమశిక్షణ, విలువలతో కూడిన శిక్షణ, మరియు జాతీయ స్థాయిలో విద్యార్థులు సాధిస్తున్న విజయాలు ఆ సంస్థకు అవార్డును తీసుకొచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక మంత్రి హెచ్ అంజనేయ, ఆధ్యాత్మిక నాయకులు డాక్టర్ మలయ శాంతముని, నటుడు చేతన్ కుమార్ పాల్గొని విశ్వం విద్యా సంస్థలకు అభినందనలు తెలిపారు.

## అమ్మా ఎమ్మెల్యే మేడం మీకు దండం పెడుతున్నా... మా గ్రామంలో డంపింగ్ వద్దే వద్దు

**- నాకు ప్రజల ఆరోగ్యమే ముఖ్యం .....**

**- సూళ్లూరుపేట శివంగి ఎమ్మెల్యే విజయశ్రీ...**

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పురపాలక సంఘం డంపింగ్ యార్డ్ కోసం సూళ్లూరుపేట మండల కేంద్రములోని కొన్నంభట్టు రెవిన్యూ పరిధిలో ఇటు అధికార పక్షానికి చెందిన వ్యక్తులు డంపింగ్ యార్డ్ కు సహకరిస్తే అటు ప్రతిపక్షం సర్పంచ్ వ్యతిరేకించిన కొంత మంది ఒత్తిడితో పంచాయితీ అప్రూవల్ పై సంతకం పెట్టిన వెంటనే అధికారులు భూమి కోసం స్పీడ్ పెంచి కొన్నంభట్టు రెవిన్యూ లో 10 ఎకరాలు భూమిని పురపాలక సంఘం కమీషనర్ కె చిన్నయ్యకు పట్టా పంపిణి చేశారు. దీంతో సంబర పడ్డ మున్సిపాలిటికి గత నెల రోజులుగా చెత్త ట్రాక్టర్లు పోన్ గ్రామస్తులు అడ్డుకోవడం సదా మాములుగా మారింది. దీంతో కొన్నిం భట్టు పరిసర ప్రాంతాల ఎకం కావడంతో రెండు రాజకీయ పార్టీలు జతకట్టి డంపింగ్ యార్డ్ వద్దు అని అధికారులకు , సూళ్లూరుపేట శివంగి ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ కి డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలకు కలిగే నష్టాలు వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే విజయశ్రీ శనివారం అధికారులతో కలిసి కొన్నంభట్టు ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. అక్కడ ఉన్న సుమారు 300 మంది ఒక చోటకు చేరుకుని ఎమ్మెల్యే గారికి ఉండింగ్ యార్డ్ వల్ల జరిగే నష్టాలను ముక్త కంఠంతో చెప్పుకోవడంతో చేసేది ఏమి లేక మరొక చూటు కి మార్చె ప్రయత్నం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ నాకు ప్రజల యొక్క ఆరోగ్యమే ముఖ్యమని ప్రజల కోసం ప్రజల సౌకర్యం వారికి సేవలు చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. డంపింగ్ యార్డ్ వలన 3 గ్రామాల ప్రజల కు సంబంధించిన ఉంపింగ్ సమస్య ను పరిస్కరించేందుకు నేను ఈ రోజు ప్రత్యక్షంగా చూలని రావడం జరిగిందని అన్నారు. పురపాలక సంఘంగా నికి కావలసిన డంపింగ్ యార్డ్ కి మరో క చోటికి మార్చేందుకు కృషి చేస్తామని ప్రజలకు తెలియ చేశారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు బకాయిలు చెల్లించండి




**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం ఇప్పటికైనా చెల్లించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు కోరారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2018-2021 మధ్య పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు డిఏ అరియర్స్ ఇవ్వడానికి ప్రభుత్వం ఆమోదించినప్పటికీ చెల్లింపులు జరగలేదని,హెడ్ ఆఫీస్ నందు పనిచేసిన సిబ్బందికి మాత్రం అందాయన్నారు. 2020 నుంచి రిటైర్మెంట్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పటికీ అందలేదని,అది కూడా హెడ్ ఆఫీస్ వాళ్లకు మాత్రమే అందడం జరిగిందన్నారు. కనీసం ఎర్న్ లీవ్ ఎన్కేష్మెంట్ కూడా 2023లో సిఎఫ్ఎంఎస్ లో 142 మంది ఫైళ్లను బడ్జెట్ లేదనే కారణంగా తిరస్కరించడం జరిగిందని వాపోయారు. అలాగే ఇంక్రిమెంట్స్ ప్రమోషనల్ ఇంక్రిమెంట్స్,పిఆర్సి శాలరీ అరియర్స్ పెండింగ్ లో ఉన్నాయన్నారు. తక్షణం కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల బకాయిలను ఒకేసారి కాకపోయినా విడతల వారీగా అయినా చెల్లించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం కార్యదర్శి ఉదయభాస్కర్, నారాయణ,గుణశేఖర్, కిరణ్మయి,తదితరులు పాల్గొన్నారు.

## ఎంసీఏలో రిమ్స్ విద్యార్థుల విజయకేతనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ విడుదల చేసిన ఎంసీఏ మొదటి సెమిస్టర్ ఫలితాలలో బైరాగి పట్టెడ లోని రిమ్స్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగుర వేశారు. కళాశాల విద్యార్థిని పి సరస్వతి 8.95 మార్కులతో టాపర్గా నిలిచిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం కళాశాలలో అభినందన ఏర్పాటు చేసిన ఉత్తమ ప్రతిభచాటిన సరస్వతితో పాటు పలువురు విద్యార్థులను అభినందించారు. తమ విద్యార్థులు పావని (8.65), లహరి (8.56), పల్లవి (8.54), యామిని (8.50) జిపిఏతో పాటు, పలువురు విద్యార్థులు అత్యుత్తమ జిపిఏతో విజయకేతనం ఎగురవేశారని తెలిపారు. అలాగే నేడు ఎస్వీయూ విడుదల చేసిన ఎంబీఏ మొదటి సెమిస్టర్ ఫలితాలలో తమ విద్యార్థి ఎన్.పావని (7.84) పిఏ మార్కులతో టాపర్గా నిలిచిందని, ఆర్ హేమలత (745), జయపాల్, పల్లవి (7.26) జిపిఏలతో అత్యుత్తం ఫలితాలను సాధించారని తెలియజేశారు. అనంతరం టాపర్ గా నిలిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ కొండారెడ్డి, సెక్రటరీ వై.ఆనంద్ రెడ్డి, డైరెక్టర్ విజయ్ రెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు అభినందించారు.



## వెదురుకుప్పం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలి

**- ఎమ్మెల్యే థామస్‌కు వినతి**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ను వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి అభ్యర్థించారు. వెదురుకుప్పం మండలం తుడా పరిధిలో ఉందని దీనిని తిరుపతి జిల్లాలో చేర్పిస్తామని నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ లు సైతం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యేకు వివరించారు. కొత్తపల్లి మిట్ట నుండి వెదురుకుప్పం మరియు వెదురుకుప్పం నుంచి కార్వేటినగరం వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేపించాలని, మండల కేంద్రమైన వెదురుకుప్పంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఏర్పాటు చేపించాలని, వెదురుకుప్పం హైస్కూల్ గ్రౌండ్ను మినీ స్టేడియంగా ఏర్పాటు చేపించాలని, ఐటిఐ కళాశాలకు భవన వసతినికల్పించాలని ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. పై సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాలను ఏర్పాటు చేపించి వెదురుకుప్పం మండల ప్రజలను ఆదుకోవాలని ఆయన ఎమ్మెల్యేను అభ్యర్థించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అసెంబ్లీలో చర్చించి పరిష్కారం మార్గాలను ఏర్పాటు చేపిస్తానని హామీ ఇచ్చినట్లు మోహన మురళి తెలిపారు.

## గుంతలు పోర్చండి సారూ..

**- ప్రమాదాలకు నిలియంగా రహదారులు...**

**పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** వర్షాలు పడుతుండటంతో ప్రమాదాలకు నిలయంగా ఆర్ అండ్ బి రహదారులు మారాయి. పరమాల నుంచి అనుప్పల్లి వరకు ఉన్న ప్రధాన రహదారిపై పెద్దపెద్ద గుంతలు ఉండడంతో వర్షపు నీరు చేరి చెరువులు తలపిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులకు రోడ్డుపై నీటిలో గుంతలు కనిపించక ప్రమాదాల బారినపడి ఆసుపత్రుల పాలు అవుతున్నారు. టీటీ కండ్రిగ సమీపంలో ఉన్నా గుంతలలో సోమవారం సాయంత్రం ద్రూచక్ర వాహనం బోల్తా కొట్టి ఇరువురికి గాయాలయ్యాయి. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి రోడ్డుపై గుంతలు పూడ్చాలని, రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్లపదలను తొలగించమని పలువురు కోరుతున్నారు.

## లోక్ అదాలత్‌లో పలు కేసులు రాజీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** నేషనల్ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం శనివారం పుంగనూరు కోర్ట్ ఆవరణలో జరిగిన రాజీ పరిష్కారంలో భాగంగా పెద్దపంజాణి పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులలో 9 గొడవ పడిన కేసులు ఇరు వర్గాలవారు రాజీ చేసుకున్నట్లు ఎస్ఐ ధనంజయ రెడ్డి తెలిపారు. కర్ణాటక మద్యం అక్రమ రవాణా చేసిన కేసులలో జరిమానాలతో కేసు పరిష్కరించుకోగా, మద్యం తాగి వాహనాలు నడిపిన 10 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి 10 వేలు చొప్పున, బహిరంగంగా మద్యము సేవిస్తున్న ఒకరికి 1000 రూపాయలు జరిమానా కోర్టు వారు విధించినట్లు కూడా ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా కిషోర్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోగోకుల్ సర్కిల్ నందు శనివారం కూటమి నాయకులు అసురి బాలాజీ ఆధ్వర్యంలో కలికిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా బాణసంచా కాలుస్తూ భారీ కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు పంచిపెట్టి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి, నిత్యం ప్రజల మధ్య తిరుగుతున్న ప్రజా నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జల్లి మనోహర్, నాన్న బాల్ కుమార్, బిజెపి అయుబ్ ఖాన్, నరసింహులు జనసేన నాయకులు శ్రీనివాసులు ఆర్ పి ఎఫ్ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ సిరి వేలు రెడ్డి పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలు పరిష్కారం చేయండి

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాలతో ఏర్పేడు మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ మండలంలో అన్ని కార్మిక సంఘాలు ఒక్కటిగా ఉండటం వల్ల సమస్యలు పరిష్కారం సులభతరం అవుతుందని తెలియజేశారు. మండలంలో కార్మికులకు ఎక్కడ సమస్య వచ్చినా సిఐటియు అండగా ఉంటుందని తెలియజేశారు.



మహాసభ సందర్భంగా కార్యదర్శి ఎన్నిక జరిగింది ఈ ఎన్నికలో ఏకగ్రీవంగా కార్యదర్శిగా కే రాంబాబుని ఎన్నుకోవడం జరిగింది. సహాయ కార్యదర్శిగా భాగ్యలక్ష్మి. అధ్యక్షులుగా షేక్ కరీముల్లా. ఉపాధ్యక్షులుగా రామకృష్ణ.. రామచంద్రని ఎన్నుకోవడం జరిగింది.

## దళిత్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా రాజశేఖర్



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా దళిత ఇండస్ట్రియల్ అసోసియేషన్ చైర్మన్‌గా మామిడి సుదర్శన్‌కు నియామక పత్రం అందజేసినట్లు రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ మామిడి సుదర్శన్ పై నమ్మకం నన్ను తిరుపతి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నియమించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు .ఎస్సీ ఎస్టీ లను పారిశ్రామికవేత్తలుగా ఎదుగుదలకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఎస్సీ ఎస్టీలకు పరిశ్రమల ఏర్పాటు అయిదు శాతం సబ్సిడీలు చేయుచున్నదని సర్వీస్ సెక్టార్ మ్యానుఫ్యాక్చరింగ్ సెంటర్ ట్రాన్స్పోర్ట్ సెక్టార్ లలో మంచి అవకాశాలు కలవాలని అన్నారు.

## మహిళ ప్రగతికి రాస్ చేయుత



**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రీయ సేవా సమితి( రాస్) లోని మహిళాభారతి పాపా నాయుడు పేట శాఖ, రాజ్ జన శిక్షణ సంస్థ వారి సహకారంతో, మహిళా పొదుపు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో చెల్లూరు గ్రామం నందు టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి. నాగరాజు నాయుడు మాట్లాడుతూ మహిళ విద్య, ఆర్థిక రాజకీయ, సామాజికంగానూ అభివృద్ధి జరుగుతున్నదని ఇది మహిళా చైతన్యానికి నిదర్శనమని వివరించారు. రాస్ సంస్థ మహిళల అభ్యున్నతికి వ్యక్తిత్వ వికాసానికి శిక్షణలు, చేతివృత్తుల శిక్షణలు, సంఘాలు ద్వారా ఆర్థిక క్రమశిక్షణ వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అవసరమైన వారు వినియోగించుకోగలరని మహిళలకు రాస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. శిక్షణా నిరంతరం లబ్ధిదారులకు ఉచితంగా కుట్టుమిషన్లను అందించడం జరుగుతుందని తెలియజేశారు. రాస్ జన శిక్షణ సంస్థ డైరెక్టర్ మోహన్ మాట్లాడుతూ వందరోజుల టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా వచ్చి శిక్షణ తీసుకోవాలని తెలియజేశారు. రాజ్ మహిళాభారతి పాపానాయుడుపేట ప్రాజెక్టు ఆఫీసర్ సి బాలాజీ రెడ్డి మాట్లాడుతూ సభ్యులు వ్యక్తిత్వ వికాసానికి ఆర్థిక క్రమశిక్షణ గురించి తెలియజేశారు. టైలరింగ్ శిక్షణ పొందినవారికి జన శిక్షణ సంస్థాన్( మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) ద్వారా సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాష్ట్ర ప్రతినిధులు ఎం హరిబాబు, వేదాచల, సీ.ముని పార్థసారథి, జ్ఞాన ప్రసన్న, ఉష అని మేటర్ లు ఏకాంబరం మరియు ఇతర సిబ్బంది, లబ్ధిదారులు పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ అశ్వత్థ నారాయణకు సన్మానం



**పుంగనూరు మెజార్‌న్యూస్:** పట్టణ పరిసరాల నందు ఎక్కడ అనాథ శవాలు కనపడిన ముందుండి దహన సంస్కారాలు నిర్వహిస్తుంటారు ఏఎస్ఐ అశ్వర్థ నారాయణ . శనివారం పట్టణంలో బిక్షాటన చేస్తూ ఓ అనాథ వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ మున్సిపల్ కార్మికుల సహాయంతో అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన దాతృత్వానికి పట్టణ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగాజర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షులు సతీష్ కుమార్ రాజు, కార్యదర్శి రెడ్డెప్ప సిఐ సుబ్బారాయుడు సమక్షంలో లో ఏఎస్ఐ అశ్వాత్ నారాయణ ను సన్మానించారు.

# చిత్తూరులో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులపై దాడి : ఆరుగురిపై కేసు నమోదు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పట్టణలోని ప్రభుత్వ ప్రధాన కార్యాలయం ఆసుపత్రిలో డాక్టర్లపై జరిగిన దాడి ఘటన పెద్ద కలకలం రేపింది. ఈ సంఘటనపై చిత్తూరు 2 టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. 13వ తేది తెల్లవారుజామున 12.30 గంటల సమయంలో అత్యవసర గది వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారం మేరకు, గాయపడిన ఏ-1 మొగిలేశ్వర్ చికిత్స కోసం తన స్నేహితులు ఏ-2 షరీఫ్, ఏ-3 లోకేష్, ఏ-4 యశ్వంత్, ఏ-5 వినేష్, ఏ-6 సందీప్‌లతో కలిసి ఆసుపత్రికి వచ్చాడు. చికిత్స సమయంలో విధి నిర్వహణలో ఉన్న డాక్టర్ రక్షిత్, డాక్టర్ సరన్, డాక్టర్ యోగేష్‌లతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో నిందితులు అసభ్య పదజాలంతో వైద్యులను దూషిస్తూ, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించారు. అనంతరం, ఏ-1 మొగిలేశ్వర్ డాక్టర్ రక్షిత్‌పై దాడి చేసి గాయపరిచాడు. తరువాత కొద్దిసేపటికి, ఫిర్యాదుదారు డాక్టర్ జి. మనోజ్ కుమార్ తన స్నేహితుడు డాక్టర్ మోహన్‌తో కలిసి అత్యవసర గది వద్ద డాక్టర్ రక్షిత్‌తో మాట్లాడుతున్న సమయంలో, నిందితులందరూ తిరిగి వచ్చి రాళ్లతో, చేతులతో వారిపై దాడి చేశారు.ఈ ఘటనపై డాక్టర్ జి. మనోజ్ కుమార్ శనివారం ఉదయం 10 గంటలకు చిత్తూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు వెంటనే కేసు నమోదు చేశారు.ఇప్పటికే ఒకరిని అరెస్టు చేసినట్లు, మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు 2 టౌన్ ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య తెలిపారు.ఈ సంఘటనతో వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ, భద్రతా చర్యలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

## లోక్ అదాలత్‌లో తీర్పు.. సుప్రీంకోర్టు తీర్పుతో సమానం

– జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి పట్టణం కోర్టు సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంనకు 12 వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి , జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీకాంత్, న్యాయవాదులు, అన్ని శాఖలు ఉన్నతాధికారులు, బ్యాంక్ సిబ్బంది , పారా లీగల్ వాలంటరీలు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ లోక్ అదాలతో ఇచ్చే తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమానం అన్నారు, దీనికి తిరిగి అప్పీల్ లేదని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్ష దారులు ఉపయోగించు కోవాలని పిలుపునిచ్చారు. కోర్టు యందు పెండింగ్ లో ఉన్న అన్ని రకాలు రాజీపడని క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, లేబర్ కేసులు, సివిల్ కేసులు, కోర్టు వరకు వెళ్లని రాజీ పడదగిన తగాదాలు లోక్ అదాలత్ తో పరిష్కరించుకో వచ్చు. లోక్ అదాలత్ అవార్డు అప్పీలు లేని అంతిమ తీర్పు అని తెలిపారు. కక్ష దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్లో అధికారులు, న్యాయవాదులు, పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి నూతనంగా ఎన్నికైన ది కోపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ షేక్. ఖాదర్ బాషా ధనుంజనేయులు, కమిటీ మెంబర్స్ లు ఎ మురళి, ఎ బాబురెడ్డి, పి.ఆర్ముగమ్, ఎం.దొరబాబు, అనిల్‌కుమార్, రాంబాబు, గోవర్ధన్, కవిత ఎమ్మెల్యే నివాసంలో కలిసి ఘనంగా సన్మానించి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి శ్రీకాళహస్తి పట్టణానికి మంచి పేరు తీసుకు రావాల్సిందిగా తెలియజేసి నూతనంగా ఎన్నికైన చైర్మన్, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లపై కేసు నమోదు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజుపల్లి సమీపములోని అడ్డు వంకలో జూదం ఆడుతున్నారనే సమాచారం మేరకు పెద్దపంజాణి ఎస్సై ధనుంజయ రెడ్డి తన సిబ్బందితో దాడి చేసి పేక ముక్కల సహాయముతో కొంతమంది లోపల-బయట అనే జూదము ఆడుతుండగా 8 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.16250 నగదు స్వాదీనము చేసుకొని వారిపై పంజాణి పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్115/2025 గా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# అమరావతి రాజధానిలో వంచనకు సిద్ధమైన జగన్ మోహన్ రెడ్డి బృందం

## -డా.ఎం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పూటకో మాటతో, రోజుకో నాటకం వేస్తూ, బతుకంతా అబద్దాలు, మోసాలతో గడుపుతున్న జగన్ మోహన్ రెడ్డి బృందం... అమరావతిని వంచించడానికి సిద్ధమయ్యారని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికలు అయ్యాక ఒక మాట మాట్లాడే జగన్ మాటలకు స్థిరత్వం లేదని, అమరావతి పరిరక్షణ ఉద్యమాన్ని జగన్ ఎంత రాక్షసంగా అణిచేయాలని చూసాడో అందరూ చూసారని, ఇప్పుడు మళ్ళీ ఈ జె-టర్న్ తీసుకోవడం వెనుక ఇంకేదో కుట్ర ఉందని రాష్ట్ర ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మడమ తిప్పడం, మాట తప్పడం నరనరాన జీర్ణించుకున్న జగన్ రెడ్డి బృందం నోటి వెంట మరో అబద్ధం పురుడు పోసుకున్నదని, మూడు రాజధానులు అని మేము ఎప్పుడూ చెప్పలేదని పచ్చి అబద్ధం చెబుతూ,ఈ విషయంలో జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ఒప్పుకొని తమ పరువు తామే తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాజధానిపై ఇంకా ఎన్ని జే-టర్న్ లు తీసుకుంటారో తెలియట్లేదని, సజ్జల, జగన్‌ని బకరా చేస్తున్నాడా ? జగన్,సజ్జలని బకరా చేస్తున్నాడా లేక ఇద్దరూ కలిసి డ్రామా ఆడుతున్నారా ఏది ఏమైనప్పటికీ ప్రజలు ఈ డ్రామాలు పట్టించుకోరని జగన్ బృందాన్ని హెచ్చరించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన తరువాత గత సంవత్సరం కాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రభుత్వ , ప్రభుత్వేతర సంస్థల కార్యాలయాలు తమ కార్యకలాపాలను పరుగులు పెట్టిస్తున్నారని, ఇది చంద్రబాబు నాయుడు కార్య దక్షతతోనే సాధ్యం అవుతున్నదని కొనియాడారు. అమరావతి నిర్మాణానికి నిధులు అందకుండా చేయాలని ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు మరియు ఇతర ప్రపంచ దేశాలకు తప్పుడు సమాచారం పంపించి, అమరావతిని చిదిమేయాలని శతవిధాలా ప్రయత్నించిన జగన్ బృందం ఇప్పుడు అమరావతి పట్ల సానుకూలంగా మాట్లాడటం ద్వారా నయా వంచనకు తెరతీశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వన్నియకులా క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఎసియస్ చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ చైర్మన్ డి.వి.నారాయణ,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మణి, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పుష్పపల్లకిపై పార్వతీ పుత్రుడు



**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్ర మైన కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగుతున్న స్వామి వారి ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి పుష్పపల్లకిపై సిద్ధి బుద్ధి సమేతుడైన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారు ఊరేగుతూ భక్తులను అలరించాయి. ప్రత్యేక ఉత్సవాలలో పుష్పల్లికి,కల్పవృక్ష వాహనం, తెప్పోత్సవం, వంటి సేవలు ప్రధాన మైనవి. ఈ మేరకు ఆలయ వరుస ఉభయదార్లు అయిన చిగరపల్లి గ్రామానికి చెందిన కె.భాగ్యలక్ష్మి, కాకర్లవారిపల్లి గ్రామానికి చెందిన ఎన్.దామోదర్ నాయుడు, కుటుంబ సభ్యులు, తిరువణం పల్లి గ్రామానికి చెందిన కె.మోహన్ నాయుడు,బ్రదర్స్,వి రాజన్, బ్రదర్స్ ఎం.రామనాథం నాయుడు, అగరంపల్లి గ్రామానికి చెందిన ఎం.రాజారెడ్డి, అడపగుండ్లపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు జి.కృష్ణమ నాయుడు, సన్స్,అగరంపల్లి గ్రామానికి చెందిన ఎనరసింహ రెడ్డి, సన్స్, కేర్తి శేషులు యం.శ్రీరాములు రెడ్డి,అండ్ కో, చిత్తూరు కి చెందిన కీర్తిశేషులు యం.బాలకృష్ణా రెడ్డి, జి.శేషయ్య నాయుడు,అండ్ సన్స్, బి.సురేంద్ర చౌదరి,సి ఏ, అడపగుండ్లపల్లి గ్రామానికి చెందిన యం.మనోహర్ నాయుడు, అండ్ బ్రదర్స్, చింత గుంపలపల్లి గ్రామనికి చెందిన జి.అంజనేయులు నాయుడులు ఉభయదార్లుగా వ్యవహరించారు. ప్రతి ఏడాది స్వామివారికి పుష్పల్లికి సేవలను అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయి తీగా మారింది. అదేవిధంగా ఆలయ ఉభయదార్ల శనివారం ఉదయం స్వామి వారి మూల విరాట్‌కు వివిధరకాల పరిమిళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, చందన అలంకరణ సేవ నిర్వహించారు. అలాగే వివిధరకాల పరిమిళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకిం చి స్వామి వారికి వేద పండితులచే మంత్ర ఘోష నడుమా దూప దీప నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. అదేవిధంగా ప్రధాన ఆల యంతో పాటు గర్భాలయం, అంత్రాలయం, అర్ధమండ పం, అనివేటి మండపం, శుభధ మండపం, స్వామి వారి బంగారు ధ్వజ స్థంభంలను వివిధ రకాల పరిమిళ పుష్పాలతో రంగు రంగుల విద్యుత్ దీపాలతో, అరటి బొద్దెలు, మామిడి తోరణాలతో, వివిధరకాల పరిమిళ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం 108 పాలకళాశాలతో అభిషేకం నిర్వహిం చారు. తరువాత సిద్ధిబుద్ధి సమేతుడైన వరసిద్ధి వినాయక స్వామి వారిని వివిధరకాల పరిమిళ విదేశ పుష్పాలతో రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన పుష్పల్లికి సేవపై ఉంచి కాణిపాకం గ్రామ మాడ వీధుల గుండా మంగళ వాయిద్యాలు చక్కభజనలు ,కోలాటాలు, విచిత్ర వేశాలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నడుమ అత్యంత వైభవంగా ఊరేగించారు. ఆలయంలో ఉదయం నుంచే కేరళ వాయిద్యాలు ,నృత్య ప్రదర్శనలు నడుమ ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆలయ ఈఓ పెంచలకిషోర్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ఎఈఓ లు రవీంద్ర బాబు, ఎస్వీ కృష్ణా రెడ్డి, హరిమాధవ రెడ్డి,ప్రసాద్,ధనపాల్, సూపర్ డెంట్లు వాసు,కోదండ పాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిట్టిబాబు, ఆలయ ప్రధాన అర్చకులు, ఎన్.సోమశేఖర్, సహాయక అర్చకులు, ధర్మేశ్వర్ గురుకుల్, గణేష్ గురుకుల్, శ్రీని వాస ఆచార్య లు, బాలసుబ్రమణ్యం, శివకుమార్, ఉన్ని కృష్ణ, రవి లతో పాటు వేదపండితులు, అధికార్లు, సిబ్బంది, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు, ఆలయ ఉభయ దార్లు తదితరులు పాల్గొన్నారు.





# రాజనాల బండపై సత్య ప్రమాణాల జోరు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండపై శనివారం సత్యప్రమాణాలు జోరుగా కొనసాగిం చారు. ఉదయాన్నే టీటీడీ టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తిచే ప్రసన్నా ఆంజనేయస్వామి, లక్ష్మీనరసింహ స్వామికి విశేష పూజలు నిర్వహించారు. తరువాత చిత్తూరు, బంగారుపాలెం బి.కొత్తకోట నిమ్మలపల్లి మండలం బండ్లపై మొదలగు గ్రామాల నుంచి ప్రమాణాలకు హాజరాయ్యారు. కొందరు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. గతవారంలో ప్రమాణలు వచ్చిన వారికి ప్రమాణా లు చేయక మునుపే రూ.50వేలు రికవరీ అయినట్లు టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ తెలియజేశారు. ఈ క్రమంలో భక్తులు ఆలయాన్ని దర్శించి ఆంజనేయ స్వామికి పూజలు అందించారు. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





# ఇండోర్ బాక్సింగ్‌హాల్‌కు భూమిపూజ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ బాక్సింగ్‌హాల్ నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ నిర్మాణానికి ముఖ్యఅతిథిలుగా శాప్‌ఛైర్మన్ రవినాయుడు, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరుకాగా జేసీఐ కమిషన్ ఛైర్మన్ డా.ఎన్.బి.హర్షవర్ధన్ రెడ్డి, జేసీఐ జోన్ ప్రెసిడెంట్ టి.భరత్ కుమార్, జేసీఐ తిరుపతి ప్రెసిడెంట్ శేషసాయితో కలసి ఇండోర్ బాక్సింగ్ హాల్‌కి భూమి పూజ చేశారు. సుమారు రూ.15 లక్షలతో నిర్మించేందుకు ముందుకు వచ్చిన జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్రతినిధులను రవి నాయుడు అభినందించారు. క్రీడాకారులు కోసం ముందుకు వచ్చిన జెసిఐని శాప్ ఛైర్మన్ అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి అన్ని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఐ అడ్మినిస్ట్రేటివ్ కమిటీ మెంబర్ జిఎల్.మనోహర్, జేసీఐ తిరుపతి ఫౌండేషన్ ఛైర్మన్ ఎమ్.భాస్కర్ నాయుడు, జేసీఐ జోన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రమోద్ కుమార్, రత్నశేఖర్, వి.దిలీప్ కుమార్, శంకర్, సోమయ్య, డీఎస్డీఓ శశిధర్ పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు ఘనస్వాగతం పలికిన పలువురు ప్రముఖులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**
జాతీయ మహిళా సాధికారత సదస్సుకు హాజరు కానున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కి ఘనస్వాగతం పలికిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, తిరుపతి, వరంగల్ పార్లమెంటు సభ్యులు ఎం.గురు మూర్తి, కడియం కావ్య, టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణ, శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి, లైజన్ అధికారు లు డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, ప్రజాప్రతినిధులు తదితర అధికారులు లోక్‌సభ స్పీకర్‌కి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.







## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## ఆటో డ్రైవర్లకు దసరా కానుకపై వైసీపీ విమర్శలకు

# ఎమ్మెల్యే మురళీమోహన్ కౌంటర్..



**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లిలో ఆటో డ్రైవర్లకు దసరా కానుకగా రూ.15 వేల ఆర్థిక సాయం అందిస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ కౌంటర్ ఇచ్చారు. విజయవాడలోని టీడీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...."పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ఆటో డ్రైవర్లను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టింది వైసీపీ ప్రభుత్వం. ఒక్కో ఆటో డ్రైవర్‌కు వచ్చే ఆదాయం కంటే ఆటో మెయింటినెన్స్ ఖర్చే ఎక్కువయ్యే పరిస్థితి ఏర్పడింది. రహదారులు గుంతలతో నిండిపోవడంతో లక్షల్లో నష్టపోయారు. దాంతో పోలిస్తే ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించిన దసరా కానుకగా రూ.15 వేల ఆర్థిక సాయం నిజమైన సంక్షేమానికి నిదర్శనం" అన్నారు. రాష్ట్రంలోని 2.61 లక్షల ఆటో డ్రైవర్లు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని ఆయన వివరించారు. గుంతలు లేని రహదారులు, కార్మికులకు నేరుగా ఆర్థిక సాయం ఈ రెండూ కలిపి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని మురళీమోహన్ తెలిపారు. వైసీపీ హయాంలో నాసిరకం మద్యం విక్రయంతో అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నాణ్యమైన మద్యం అందిస్తున్నదని ఆయన అన్నారు. కొన్ని నెలల్లోనే కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుండటంతో వైసీపీ నేతల గుండెల్లో భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. "ప్రజా సంక్షేమం పూర్తిగా అణచివేయబడిన వైసీపీ పాలనలో ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వమే భయపెట్టింది. అది రాక్షసత్వం కాదా? మరో ఆరు నెలల్లో వైసీపీ నేతలకు మాట్లాడేందుకు మాటలు రావు. ప్రజలు ఇప్పటికే వైసీపిని త్రోసిపుచ్చే పరిస్థితి సృష్టించారు" అని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. అలాగే, ఇటీవల నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజలను రక్షించడంలో మంత్రి నారా లోకేష్ చూపిన స్పందనను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ "ఆపదలో ఉన్నవారిని సురక్షితంగా స్వగ్రామాలకు చేర్చిన తీరు ప్రజల హృదయాలను గెలుచుకుంది. అలాంటి సేవ చేస్తున్న ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు చేయడం అర్ధరహితం" అని మురళీమోహన్ అన్నారు.



## జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ల కార్యవర్గం ఎన్నిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఏపీ మాల గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా నూతన కార్యవర్గం ఎంపికైంది. ఈ మేరకు ఎస్వీయూలోని ఇంజనీర్స్ భవన్లో శనివారం ఆ సంఘం జిల్లా, రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మాల ఉద్యోగులు ఐక్యతో కలసికట్టుగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా జంగా విజయానంద, సెక్రటరీగా పి రామకృష్ణ, ట్రెజరర్ గా పి. వెంకటేశర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రత్నప్రసాద్, వైస్ ప్రెసిండెంగా అరవింద్, అడ్వైజర్ శంకరయ్య, పబ్లిక్ సెక్రటేరీగా శ్రీనివాస్ తో పాటు జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ జడ్జి గుర్రప్ప, రిటైర్డ్ జెడి విజయ్ కుమార్, ఎస్వీయూ ప్రొఫెసర్ బాలాజీ, తలారి మహేష్ ను గెజిటెడ్ అధికారులు ఘనంగా సన్మానించారు. అంతకముందు ఏపీ మాల గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం ఆధ్వర్యంలో ఎస్వీయూ ఎదుటగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 15న ఆటో సమస్యలపై కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి



**నాయుడుపేట, మేజర్ న్యూస్** సెప్టెంబర్ 15న ఆటో సమస్యలపై కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ రెడ్డి సతీష్ కోరారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ రెడ్డి సతీష్ మాట్లాడుతూఆటో డ్రైవర్లు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక బతుకు దరువుకై ఆటో తోలుతున్నాము ఆటో కార్మికులకు గత వైసిపి ప్రభుత్వం సంవత్సరానికి ?10,000 ఇచ్చేవారని వారి ఇచ్చే డబ్బులు కాకుండా మేము బాడుగులు తోలుకొని ఫైనాన్స్ ఇంట్లో జీవనం గడిపేవారుమని అన్నారు. సిఐటియు నాయకులు శివకవి ముకుందా అబ్దుల్లా మాట్లాడుతూ కోటమీ ప్రభుత్వం అధికారానికి వచ్చి ఆటో కార్మికులు కడుపులో కొట్టే విధానాలు చేపడుతున్నారని ఆటో కార్మికులకు ప్రభుత్వం బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వనందు ప్రైవేట్ ప్రైవేటు ఫైనాన్స్లో అధిక వడ్డీతో ఆటోలు కొని ఆర్టిఏ చలానాలు ఈ చలానా రమణా రంగాన్ని మొత్తం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనతో ఇప్పటికే డ్రైవింగ్ లైసెన్సులు ఫిట్నెస్ సర్టిఫికెట్ కు జారీచేసే ఏ, టి, సి, సెంటర్లను ఏర్పాటు చేసి రవాణా కార్యాలయాలను నిర్వర్యం చేశారు ఒక్కసారి ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసం ఏ,పీ,సి సెంటర్లకు 860 రూపాయలు చలానా చెల్లించాలి అందులో ఫెయిల్ అయిన ఎడల మరల చలానా 60 రూపాయలు చెల్లించాలి అన్ని అర్హతలు ఉన్న ఉద్దేశ పూర్వకంగా చేస్తున్నారని ఇది చాలాదన్నట్టుగా భారత్ అన్యాయ సహిత 2023లో డ్రైవర్లను జైలు పాలు చేసే ప్రమాదకర ఏదైనా పొరపాటున ప్రమాదం జరిగితే పది లక్షల రూపాయలు వరకు జూరీమాన జీవిత జైలు శిక్ష విధించాలని ఈ చట్టం వల్ల డ్రైవర్లు జైలు పాలు చేసే ప్రమాదకరమైన సెక్షన్ 106- 1,1 06 ఈ చట్టాన్ని తీసుకొస్తున్నారని ఈ ప్రమాదకరమైన ఈ2 చట్టాలను వెంటనే రద్దు చెయ్యాలి ఇన్ని ఇబ్బందులతో సతమతం అవుతున్న ఆటో కార్మికులపై మూలిగే నక్కపై తాటికాయ పడే సామెతల ఫ్రీ బస్సులు ఏర్పాటు చేయడంతో పూర్తిగా కార్మికులకు ఉపాధి కోల్పోయారని అందువల్ల కార్మికులకు సంవత్సరానికి 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆటో కార్మికులందరూ ఈనెల సెప్టెంబర్ 15న తిరుపతి కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా కె అధిక శాతంతో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మహేష్ రమేష్ రఫీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గురజాల చెన్నకేశవుల నాయుడుకు గౌరవం డాక్టరేట్ ప్రదానం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తండ్రి, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు కి బెంగళూరుకు చెందిన భరత్ విర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. శనివారం బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు డాక్టరేట్ పట్టాను, మెమోంటోను అందించారు. జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న వివిధ రకాల సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించారు. ఈ సందర్భంగా పలువురు గురజాల చెన్నకేశవుల నాయుడుని అభినందించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.





## సమాజ నిర్మాణంలో అధ్యాపకులు కీలకం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దరంలో అధ్యాపకులు కీలకమని టిటిడి మాజీ విద్యాశాఖ అధికారి ఎం భాస్కర్ రెడ్డి అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ అధ్యాపక పుష్కరాలు అందుకున్న డిగ్రీ అధ్యాపకులను శనివారం వేమన విజ్ఞాన కేంద్రంలో ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఉత్తమ ఉపాధ్యాయుడు విద్యార్థులకు మార్గదర్శకుడు మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును కూడా నిర్మాణం కురిచేస్తున్నారని తెలిపారు. అనంతరం శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ పి.కుమారి నీరజ, నగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ ఎం. భాస్కర్ రాజు, చిత్తూరు పివికేఎన్ ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న ఉర్దూ అధ్యాపకులు డాక్టర్ ఈ.మహమ్మద్ అన్వర్ హుస్సేన్ లను జ్ఞాపిక అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జి సి జి టి ఏ జిల్లా అధ్యక్షులు టి.నరసిం హులు, కార్యదర్శి ఎస్. శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి డాక్టర్ పి.సుజన, చీరాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి, పదవీ విరమణ చెందిన ప్రిన్సిపాల్ లు డాక్టర్ జి. శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సి.సుకుమార్ రెడ్డి, డాక్టర్ ఆర్. రాజేంద్రనాయుడు, వే ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ పైడి అంకయ్య, డాక్టర్ ధనంజయ రెడ్డి, వి.వీరయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**శాంతిపురం మేజర్ న్యూస్** శాంతిపురం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం 38 మందికి 48,68373 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కడ పొలిటికల్ ఛైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం ముద్దుబిడ్డ ప్రియతమ నేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం వివిధ కారణాలవల్ల ఆసుపత్రిలో చికిత్స పొందిన 38 మందికి 48,68373 రూపాయలు విలువచేసే చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొన్న వీరు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని సదుద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ను బాధితులకు అందజేసినట్టు తెలిపారు. మన ముఖ్యమంత్రి ప్రజల మనిషిని అన్ని విధాలుగా ప్రజలను ఆదుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా సీఎంఆర్ చెక్కులు పొందిన వారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ధన్యవాదాలు తెలిపి చంద్రబాబు నాయుడు మాకు చేసిన మేలును మా జీవితాంతం గుర్తుకు ఉంటామని వారికి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శాంతారామ్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, మండల నాయకులు విశ్వనాథ్ నాయుడు విజయ్ రామ్ రెడ్డి , ఉదయ్ కుమార్, ఆర్ఎస్ మనీ, పి వి నాగరాజు, చంద్ర, గోపాల్, చలపతి, బసవరాజు, అనసూయ, , శ్యామల, హరినాథ్ రెడ్డి, లోకేష్ మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకా వేయించుకోవాలి

**గూడూరు మేజర్‌న్యూస్:** జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకా వాల్‌పోస్టర్‌ను ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆవిష్కరించారు. ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న ఈ వ్యాక్సిన్ పాడి పరిశ్రమకు ఎంతో ఉపయోగమన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ లీలావతి, ప్రాంతీయ పశు వైద్యశాల ఎడి డాక్టర్ సురేష్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, పనబాక కోటేశ్వరరావు, బాలకృష్ణమ నాయుడు, ఇజ్రాయెల్ కుమార్ పాల్గొన్నారు.



## మాలల గెజిటెడ్ అసోసియేషన్ నాయకుడిగా రాఘవులు



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** తిరుపతిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మాలల గెజిటెడ్ ఆఫీసర్ అధికారులు సంఘానికి శనివారం నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా కమిటీ సభ్యులు కెవి.రాఘవులు, సైనిక వెల్ఫేర్ అధికారి చిత్తూరు జిల్లా సెక్రెటరీగాను జీ.వి. సత్యనారాయణ పూతల పట్టు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో లెక్చరరు వైస్ ప్రెసిడెంట్ చిత్తూరు జిల్లాకు ఎన్నుకోబడ్డారు.

## బాక్సింగ్ స్కూల్ గేమ్స్ ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా బాక్సింగ్ స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు నిర్వహించారు. తిరుచానూరు జడ్పీ హైస్కూల్‌లో శనివారం జరిగిన బాక్సింగ్ స్కూల్‌గేమ్స్ పోటీలకు అందరు 14, 17, 19 క్యాటగిరిలకు జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను ఎంపిక చేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యతను గుర్తించి క్రీడాకారులను ఎంపిక చేసామని, ఎంపికైన క్రీడాకారులు పోటీలలో విజేతలు నుంచి జిల్లాకి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ ఎంపిక పోటీలకు 160మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.మురళి, వ్యాయామ ఉపాధ్యాయులు, కొచ్‌లు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌లో 245 కేసులు పరిష్కారం

**పలమనేరు మేజర్‌న్యూస్:** జాతీయ లోక్ అదాలత్‌లో 245 కేసులు పరిష్కారం అయినట్లు సీనియర్ సివిల్ న్యాయమూర్తి వావిలి ఆదినారాయణ తెలిపారు. శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ నందు 245 కేసులు పరిష్కారం చేయబడినది. ఇందులో సివిల్ కేసులు03, క్రిమినల్ కేసులు186 బ్యాంకు వివాద కేసులు56. మొత్తం రికవరీ చేసిన అమౌంటు35, 66,571/-(35 లక్షల 66 వేల5 వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే) ఈ సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులు సామరస్య మైన పరిష్కారమునకు అంగీకరిస్తే ధనము, సమయం ఆదా అవుతుంది అని తెలిపారు. అలాగే కక్షిదారులు రాజీ మార్గంలో పరిష్కరించుకుంటే ఈ లోక్ అదాలత్ నందు సివిల్ ధావాలపై కోర్టుకు కట్టిన ఫీజును తిరిగి పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యల్.భాస్కర్, సీనియర్ న్యాయవాదులు రాజారెడ్డి, లక్ష్మీపతి, పరమశివప్ప, నారాయణరెడ్డి, ఆంజనేయులు, జూనియర్ న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు, పోలీస్ అధికారులు, బిఎస్ఎన్ఎల్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.




## వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** పుంగనూరు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్ల కొరకు వ్యవసాయ డిప్లమా కోర్సుకు ఇప్పటికే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు చేసుకొని టెన్త్‌పాసైన లేదా ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మదన్మోహన్ తెలిపారు. ఈనెల 15న కృష్ణా ఆడిటోరియం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం గుంటూరులో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడునున్నారు. ఆసక్తిగల విద్యార్థులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో హాజరు అయ్యి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల పుంగనూరు నందు అడ్మిషన్ పొందు వచ్చునని ఆయన వివరించారు. ఈ కోర్సు కాలవ్యవధి రెండు సంవత్సరాలని ఈ కోర్సులో పదవ తరగతిలో వచ్చిన మార్పుల ఆధారంగా సీటు కేటాయించడం జరుగుతుందన్నారు. డిప్లమా కోర్సు పూర్తయిన తర్వాత విద్యార్థులకు బిఎస్సి అగ్రికల్చర్‌తో పాటు ఇతర డిగ్రీ కోర్సులలో ప్రవేశం ఉపాధి అవకాశాలు ఉన్నందున విద్యార్థులు వారి తండ్రులు గుర్తించి ఈ అవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9381351156, 9010402068 నంబర్లకు సంప్రదించాలన్నారు. లేదా www.angrau.ac.in వెబ్సైట్లో సంప్రదించాలని ఆయన కోరారు.



# సింగిల్ విండో చైర్మన్‌గా ప్రకాష్ నాయుడు

**కె.వి.బి.పురం మేజర్‌న్యూస్:** కేవీబీ పురం మండలం సింగిల్ విండో చైర్మన్‌గా నాయుడు నియమితులయ్యారు. ఆరె గ్రామానికి చెందిన ప్రకాష్ నాయుడుకి సింగల్ విండో చైర్మన్‌గా పదవి వచ్చినందుకు సంతోషముతో ఆరే యువత బాణ సంచాల పేల్చి సన్మానించడం జరిగినది. ప్రతినిత్యం ప్రకాష్ నాయుడు టిడిపిలో మంచి స్థానాన్ని కల్పించుకుంటూ తనదైన శైలిలో పనిచేస్తూ అలాగే ప్రతి ఒక్కరికి సహాయం చేస్తూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ కేవీబి పురం మండల తెలుగుదేశం పార్టీ నాయకుల అందరితో మంచిగా ఉంటారని మండల తెలుగుదేశం పార్టీ అభిమానులు చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలోయూనిట్ ఇంచార్జ్ రామ్ నాయుడు డీలర్ వెంకటేశులు విజయేంద్ర వర్మ దొరబాబు శరవణ హేమంత్ చందు ప్రవీణ్ చలపతి మరియు యువకులు పాల్గొనడం జరిగింది. అలాగే సత్యవేడు ప్రోగ్రాం కమిటీ ఇన్చార్జి శంకర్ రెడ్డి గారికి ప్రకాష్ నాయుడు కృతజ్ఞతలు తెలపడం జరిగినది. అనంతరం ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ పార్టీ గుర్తించి తనకు ఇచ్చినటువంటి ఈ పదవిని సక్రమంగా నిర్వహిస్తూ అలాగే ప్రజల అందరికీ చేరువులో ఉండి బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని చెప్పడం జరిగింది. తాను చేసిన సేవలను గుర్తించి తెలుగుదేశం పార్టీ గుర్తించి ఈ పదవిని ఇచ్చిన తెలుగుదేశం పార్టీ పెద్దలకు అలాగే ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగినది.



## కెసి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**శాంతిపురం మేజర్‌న్యూస్:** కుప్పం కె.సి.హాస్పిటల్ ఆధ్వర్యంలో శాంతిపురం మండల పరిధిలోని పరమహంస యోగానంద స్కూల్‌లో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ మంజునాథ్ నేతృత్వంలో జరిగిన ఈ శిబిరంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, ఈసీజీ వంటి ప్రాథమిక వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. విద్యార్థులకు వర్షాకాలంలో సాధారణంగా వచ్చే వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా నీరు శుభ్రంగా తాగడం, ఆహార పరిశుభ్రత పాటించడం, దోమల వల్ల వచ్చే వ్యాధుల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ మంజునాథ్ సూచించారు. ఈ శిబిరంలో డాక్టర్ మేజర్ కొండరెడ్డి, నోమిక, హాస్పిటల్ సిబ్బంది పాల్గొని సేవలందించారు. శిబిరం వల్ల విద్యార్థులు, సిబ్బంది ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడంతో పాటు అవసరమైన వైద్య సహాయం పొందగలిగారు.స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు తరచూ నిర్వహించాలని కోరారు.



# ఏనుగు దాడిలో సెక్షన్ ఆఫీసర్‌కు గాయాలు

**పలమనేరు మేజర్‌న్యూస్:** అటవీ ప్రాంతంలో ఉన్న ఏనుగు పలమనేరు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్న పంట పొలాల వద్దకు రావడంతో ఈ సమాచారాన్ని తెలుసుకున్న సబ్ డిఎఫ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఎఫ్ఆర్ఓ నారాయణ, తమ సిబ్బందితో కలిసి పట్టణంలో సంచరిస్తున్న ఏనుగును అటవీ ప్రాంతంలోకి మళ్ళించడానికి ప్రయత్నించారు. అందులో భాగంగా సెక్షన్ ఆఫీసర్ సుకుమార్ పై ఒంటరీ ఏనుగు దాడి చేయడం జరిగింది. ఇందులో ఒక కాలు ఫ్రాక్చర్, చెయ్ ఫ్రాక్చర్ కావడంతో అతనిని ఉటావుటిన పలమనేరు ఏరియాఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం తిరుపతికి తరలించడం జరిగింది. ఎలాగో బాధలు పడుతూ ఒంటరి రేనుగును అటవీ ప్రాంతంలోకి మళ్లించడం జరిగింది. ఈ ఏనుగువలన పంట పొలాలు నష్టం చేయడమే కాకుండా అక్కడక్కడ మనుషులను చంపడం గాయపరచడం జరుగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో పంట పొలాల వద్ద మేత మేస్తుండగా ఒక దూడపై కూడా ఏనుగు దాడి చేయడం జరిగింది. ఏనుగులను కట్టడి చేయడానికి ఫారెస్ట్ అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. బాణాసంచా పేలుస్తూ అటవీ ప్రాంతంలోకి ఏనుగును తరలించారు.



# రాజీ మార్గమే రాజమార్గం : న్యాయమూర్తి మీనాక్షి సుందరి

### లోక్ అదాలత్‌లో 62 కేసులు పరిష్కారం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రాజీమార్గమే రాజ మార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని రాజీమార్గమే రాజమార్గమని, ఒక కేసులో రాజీ పడటం వల్ల ఇరువర్గాలు ఆ కేసులో గెలిచినట్లే అనిన్యాయమూర్తి మీనాక్షి సుందరితెలిపారు. నాయుడుపేట పట్టణంలోని కోర్టు ఆవరణంలో నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 62 కేసులు పరిష్కారం అయినట్లు న్యాయమూర్తి మీనాక్షి సుందరి తెలియజేశారు. క్రిమినల్ కేసులు 58, సివిల్ కేసులు 4మొత్తం 62 కేసులు పరిష్కారం కాగా రూ.21,31,000లు భాదితులకు అందించడం జరుగు తుందని తెలిపారు. చిన్న, చిన్న గొడవలతో కోర్టుల చుట్టూ తిరగకుండా లోక్ అదాలత్‌లో సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.



# వేపగుంట విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



**పుత్తూరు, మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయి కళా ఉత్సవ్ 2025 కార్యక్రమాలు కార్వేటినగరం డైట్ విద్యా కళాశాలలో సెప్టెంబర్ 11, 12 తేదీల్లో ఎంతో ఉత్సాహంగా జరిగాయి. ధియేటర్ కళల పోటీలో వేపగుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్ యేసు కుమార్, పూజిత, అనుష్క, దీక్షిత మొదటి బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అలాగే పాటల పోటీలో సమీరా, సబిత తృతీయ బహుమతిని సాధించారు. వాద్య సంగీత పోటీలో జాన్ వెస్లీ, హార్దిక్ ప్రోత్సాహక బహుమతిని పొందినట్లు కళా ఉత్సవ్ నోడల్ అధికారి రంజిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్, డైట్ కళాశాల అధిపతి కృపాలక్ష్మి, ఉపాధ్యాయులైన దామోదరం, వేణుగోపాల్, శుభాషిణి, శైలజ హాజరయ్యారు. అలాగే వేపగుంట ఉపాధ్యాయ బృందం, పుత్తూరు మండల పరిషత్ అధ్యక్షురాలు మునివేలు, గ్రామ సర్పంచ్ గిరిజా ప్రసాద్, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు బాలాజీ, పాఠశాల ఛైర్పర్సన్ బుజ్జిబాబు, విజయకర్ ఫౌండేషన్ డైరెక్టర్లు కేవీఎన్ నాయుడు, ప్రేరణదాయకుడు భాగ్యరాజ్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ముందుండి మార్గనిర్దేశనం చేసిన గైడ్ ఉపాధ్యాయుడు కరుణాకర్ ని ప్రత్యేకంగా ప్రశంసించారు. వేపగుంట విద్యార్థుల ప్రతిభను గ్రామ ప్రజలు, విద్యాభిమానులు ఎంతో హర్షంగా స్వాగతించారు.

# అనువాదం ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** పద్మావతి డిగ్రీ, పీజీ కళాశాల తెలుగు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అనువాదం– ఆవశ్యకత అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత జిల్లెళ్ళ బాలాజీ వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యం మహాభారత అనువాదం తో ప్రారంభమైందని, ప్రతి ఒక్కరూ రెండు మూడు భాషలను నేర్చుకోవటం వలన అనువాద ప్రక్రియను చేపట్టవచ్చన్నారు. విద్యార్థులు పలు భాషలపై పట్టు సాధించాలని సూచించారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ అనువాదం వివిధ రంగాల్లో ఉపయోగపడుతుందని, పత్రికా, చలనచిత్ర రంగాలతో పాటు వ్యాపార రంగాలలో అనువాదం ప్రముఖ పాత్ర వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కస్తూరి, డాక్టర్ శోభ, డాక్టర్ అన్నమ్మ, ఆంగ్ల విభాగాధిపతి వెంకటలక్ష్మి, డాక్టర్ లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ అభివృద్ధి పనులు ప్రారంభం



**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన పెళ్లకూరు పంచాయతీ నందు డ్రైనేజీ అభివృద్ధి పనులు ప్రారంభించామని టీడీపీ సీనియర్ నాయకులు, స్వర్ణ ముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు అన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల ద్వారా డ్రైనేజీ పనులు ప్రారంభించామని తెలిపారు. జేసీబీ సహాయంతో సైడ్ కాలువ లో ఉన్న వ్యర్థ పదార్థాలను తొలగించి గ్రామస్తులు వాడుతున్న నీటిని ఎలాంటి అడ్డు ఆపు లేకుండా సాఫియా పోయేందుకు డ్రైనేజీని శుభ్రపరుస్తున్నామని తెలిపారు. ఆయన వెంట టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి ఉన్నారు.


# పుత్తూరు కోర్టులో పరిష్కారం త్వరితగతం

**- 214 కేసులు పరిష్కారం - 4979 మంది మధ్య రాజీ - లక్షల రూపాయల పరిహారం అందజేత**



**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు కోర్టులో శనివారం జరిగిన ప్రత్యేక విచారణల సందర్భంగా మొత్తం 214 కేసులను పరిష్కరించినట్లు కోర్టు వర్గాలు వెల్లడించాయి. వివిధ కేసులలో ఉన్న 4979 మంది వ్యక్తుల మధ్య రాజీ జరిపి, శాంతియుతంగా సమస్యలను పరిష్కరించారని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ అధికారి రాఘవేంద్ర తెలిపారు. వివరాల ప్రకారం, 182 క్రిమినల్ కేసులను పరిష్కరించి, రూ. 4,53,490 పరిహారంగా చెల్లింపులు జరిపారు. అలాగే 1862 సివిల్ కేసుల్లో సుమారు రూ. 25,00,000 విలువైన వివాదాలను రాజీ ద్వారా పరిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కోర్టులో ప్రత్యేకంగా మూడు బెంచ్‌లు ఏర్పాటు చేసి, కేసులను విచారణకు తీసుకున్నారు. ఇందులో లక్ష్మి దేవి, పుత్తూరు జనకి, పుత్తూరు కే. రమ్య సాయ్ తదితర న్యాయస్థానాధికారులు పాల్గొన్నారు. ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, శాంతియుతంగా వివాదాలను పరిష్కరించుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించారని అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా, న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కక్షిదారులకు మధ్యాహ్నం ఉచిత భోజనాన్ని అందజేశారు. అంతేకాక, జాతీయ లోక్ అథాలత్ సందర్భంగా మూడు జంటలను న్యాయవాదులు మురుగేషన్ రెడ్డి, రాజారెడ్డి, గాలి సురేష్, లక్ష్మీనారాయణ, రాజేష్ కలిసి కలిపారు.

# ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మునిరత్నం



**పుత్తూరు, మేజర్‌న్యూస్:**

ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సిఫారసుతో, రాష్ట్ర ప్రభుత్వం వడమాలపేట మండలం బోయలగడ్డ (పత్తి పుత్తూరు) ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్.మునిరత్నంని ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించింది. తన సేవలు, రాజకీయ నిబద్ధతకు గుర్తింపుగా ఈ పదవి ఇవ్వడంపై ఎస్. మునిరత్నం కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానికంగా ఆయన నియామకానికి హర్షం వ్యక్తమవుతోంది.

# చంద్రగిరి వైభవాన్ని చాటి చెప్పేలా ఏర్పాట్లు..

## చంద్రగిరి కోట ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించిన తుడా చైర్మన్..



**చంద్రగిరి మేజర్ న్యూస్** తిరుపతిలో జరుగు జాతీయ మహిళా సాధికారత సదస్సుకు హాజరయ్యే మహిళా ప్రతినిధులు ఆదివారం సాయంత్రం చంద్రగిరి కోటను సందర్శిస్తారు. వారికోసం ఇక్కడ సాంస్కృతిక కార్యక్రమాలను, రాత్రి విందు ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటులను తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి గారు శనివారం సాయంత్రం పరిశీలించారు. చంద్రగిరి కోటలో సౌండ్ అండ్ మ్యూజికల్ షో ను పరిశీలించి చంద్రగిరి కోట వైభవాన్ని చాటిచెప్పేలా ఉండాలని అధికారులకు సూచించారు. అతిథులకు రాయలసీమ ప్రత్యేక రుచులతో పాటు సౌత్ ఇండియా నార్త్ ఇండియా వంటకాలతో విందు భోజనం అబ్బురపరిచేలా ఉండాలని అధికారులను ఆదేశించారు.

# చంద్రగిరి కోటలో ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే..

**స్థానిక నాయకులుతో కలిసి**
**స్కూటర్ వెళ్లి ఏర్పాట్లు సందర్శించిన ఎమ్మెల్యే**
**అతిథులకు ఎటువంటి సమస్య రాకూడదు**
**పార్కింగ్ ఇతర ఏర్పాట్లను సక్రమంగా చేయాలి**





**చంద్రగిరి మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా చంద్రగిరి కోట నందు ఆదివారం రాత్రి మహిళా సాధికారత సభకు విచ్చేసి ఉన్నత స్థాయి అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. చంద్రగిరి కోటలో ఏర్పాటు చేసిన విందు భోజనాలకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే నాని స్థానిక నాయకులు తో కలిసి పరిశీలించారు. పార్కింగ్ ఇతర ఏర్పాట్లు కూడా తనిఖీ చేశారు. అదేవిధంగా భద్రత ఏర్పాటును కూడా స్థానిక అధికారులతో సమీక్షించారు. లైట్ మ్యూజికల్ షో గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడికి వచ్చే ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎటువంటి సమస్య లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్థానిక నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గౌస్ బాషా మాజీ జడ్పిటిసి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.